ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -236 | పేజీలు - 12 | వెల - 03/- | శనివారం 6 డిసెంబర్ 2025

## విదేశీ విద్యకు భరోసా
# 'కలలకు రెక్కలు'

**బామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు**





**వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ**

**షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం**

**జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం**

**లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు**

పార్వతీపురం **డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళు న్నామని వివరించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.

మిగతా 2లో.

## చమురు రవాణా
# ఆగదు..!

**భారత్‌తో బంధం మరింత బలోపేతం**



**భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం**

**ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం**

**సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం**

**అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం**

**ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం**

**ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం**

**మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్**



న్యూఢిల్లీ, **డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది

మిగతా 2లో.



## వాహన, గృహ రుణదారులకు ఊరట..

**వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ**

**రెపో రేటును 0.25 శాతం తగ్గించిన ఆర్‌బీఐ**

**5.5 శాతం నుంచి 5.25 శాతానికి చేరిన వడ్డీ రేటు**

**ఆర్థిక వ్యవస్థలోకి లక్ష కోట్ల నగదు పంపిణీకి నిర్ణయం**

**దేశ జీడీపీ వృద్ధి అంచనా 7.3 శాతానికి పెంపు**

న్యూఢిల్లీ, **డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమిచ్చే దిశగా భారత రిజర్వ్ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. కీలకమైన రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (0.25%) తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ద్రవ్య పరపతి కమిటీ సమావేశంలో

మిగతా 2లో.

## ఇండిగో సంక్షోభంపై దర్యాప్తు

**రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం**

**సర్వీసుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు**

**కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**




న్యూఢిల్లీ,డిసెంబర్5(ఆర్ఎన్ఎ):
ఇండిగో సంక్షోభంపై విచారణకు కేంద్రం ఆదేశించింది. సంక్షోభం నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు వెంటనే కేంద్రం రంగంలోకి దిగింది.

మిగతా 2లో.

## చదువుకు మీడియం
# అడ్డంకి కాదు

**గురువును దైవంగా భావించే సంస్కృతి మనది**

**మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ**

**చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్**






పల్నాడు, **డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదల్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు.

మిగతా 2లో.



## చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

**గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వాన పత్రిక అందచేత**

అమరావతి, **డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు.

## దేవాలయాల సంపద దేవుడిదే..
# బ్యాంకులకు వాడొద్దు

**: సుప్రీంకోర్టు సంచలన తీర్పు**

**గుడి డబ్బును సహకార బ్యాంకుల కోసం వాడరాదని ఆదేశం**

**కేరళ హైకోర్టు తీర్పును సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం**

**ప్రజల నమ్మకాన్ని బ్యాంకులు చూరగొనాలని జస్టిస్ సూర్యకాంత్ హితవు**



న్యూఢిల్లీ, **డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
దేవాలయాల ఆస్తులు, సంపదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక సంచలన తీర్పు వెలువరించింది. ఆలయాల సంపద దేవుడికే చెందుతుందని, దాన్ని సహకార బ్యాంకుల మనుగడ కోసం వినియోగించరాదని

మిగతా 2లో.

## ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా

**ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా**

**నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత**

**నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు**



వరంగల్, **డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను.

మిగతా 2లో.

## ఏపీలో యూనివర్సల్ హెల్త్ పాలసీ..

**రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం**

**పేద కుటుంబాలకు రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం**

**హైబ్రిడ్ మోడ్‌లో ఎన్టీఆర్ వైద్యసేవకు టెండర్ల ఆహ్వానం**

**రాష్ట్రంలో 1.63 కోట్ల కుటుంబాలకు లబ్ధి**



అమరావతి, **డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అమలుకు తొలి అడుగు పడింది. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించే ఈ పథకం కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు

మిగతా 2లో.

# చమురు రవాణా ఆగదు..!



.(మొదటి పేజీ తరువాయి)

అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# ఇండిగో సంక్షోభంపై దర్యాప్తు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణాపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయనున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది. విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందించేలా 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థలతో సమన్వయం, ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయాల్సిన నంబర్లు 011-24610843, 011-24693963, 096503-91859 అని తెలిపింది. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిర్ణయించినట్టు తెలిపింది. సంక్షోభానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గత నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అ÷-జగ్గ÷ంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది. ౹÷÷-లట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది.కాగా, నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది.

# చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు

-----------

# దేవాలయాల సంపద దేవుడిదే..

(మొదటి పేజీ తరువాయి)

సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది.దేవాలయానికి చెందిన డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు ఆదేశించడాన్ని సవాలు చేస్తూ అక్కడి సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కేరళ హైకోర్టు తీర్పులో ఎలాంటి పొరపాటు లేదని ధర్మాసనం అభిప్రాయపడింది.ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "సహకార బ్యాంకులను కాపాడటానికి గుడి డబ్బును ఉపయోగిస్తారా? దేవుడి డబ్బు కేవలం ఆలయ ప్రయోజనాల కోసమే వాడాలి. అది బ్యాంకులకు ఆదాయ మార్గం కాకూడదు" అని ఆయన అన్నారు. కస్టమర్ల నుంచి డిపాజిట్లు రాబట్టుకోలేకపోవడం అనేది సహకార బ్యాంకుల సమస్య... అందుకు దేవుడి సొమ్మును వాడటం సరికాదని హితవు పలికారు.ప్రజల నుంచి నమ్మకాన్ని పొందడంలో బ్యాంకులు విఫలమైతే అది వాటి సమస్యేనని పేర్కొంటూ, సహకార బ్యాంకుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దేవాలయాల డిపాజిట్లను తిరిగి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేస్తూ కేరళ హైకోర్టు తీర్పును సమర్థించింది.

## వాహన, గృహ రుణదారులకు ఊరట..

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ తగ్గింపుతో రెపో రేటు 5.5 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గింది.ఈ సందర్భంగా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యతను పెంచేందుకు మరిన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్ల ద్వారా లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. దీనికి అదనంగా 5 బిలియన్ డాలర్ల విలువైన డాలర్-రూపాయి స్వాప్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి 8.2 శాతానికి చేరడం, ద్రవ్యోల్బణం 1.7 శాతానికి పడిపోవడం భారత ఆర్థిక వ్యవస్థకు 'గోల్డెన్ పీరియడ్' అని ఆయన అభివర్ణించారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం వల్లే వృద్ధికి మద్దతుగా వడ్డీ రేట్ల కోతకు అవకాశం లభించిందని వివరించారు. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో దేశ జీడీపీ వృద్ధి అంచనాను కూడా 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది.ద్రవ్య విధానంలో తటస్థ వైఖరిని కొనసాగించాలని నిర్ణయించినట్లు మల్హోత్రా స్పష్టం చేశారు. ఆగస్టు, అక్టోబర్ నెలల్లో జరిగిన సమీక్షల్లో ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదని గుర్తుచేశారు. దేశ విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయని, ఇది 11 నెలల దిగుమతులకు సరిపోతుందని తెలిపారు. అయితే, ప్రపంచ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూల అంశాలుగా కొనసాగుతున్నాయని హెచ్చరించారు.ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం వల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రయోజనాలను వాణిజ్య బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు అందిస్తాయన్న దానిపైనే అసలైన ఫలితం ఆధారపడి ఉంటుంది.

# ఏపీలో యూనివర్సల్ హెల్త్ పాలసీ..

(మొదటి పేజీ తరువాయి)

అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎన్టీఆర్ వైద్య సేవ - ఏబీపీఎంజేఏవై పథకాన్ని హైబ్రిడ్ మోడ్‌లో అమలు చేయడానికి టెండర్లను ఆహ్వానించింది.ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధానం ప్రకారం, వార్షికాదాయం రూ. 5 లక్షలలోపు ఉన్న నిరుపేద కుటుంబాలకు రూ. 2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ మోడ్‌లో వైద్యం అందిస్తారు. ఒకవేళ వైద్య ఖర్చులు ఆ పరిమితి దాటితే, రూ. 25 లక్షల వరకు అయ్యే అదనపు ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుంది. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న (ఏపీఎల్) కుటుంబాలకు రూ. 2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది.ఈ పథకం అమలు కోసం టెండర్ నిబంధనలలో ప్రభుత్వం కొన్ని కీలక సవరణలు చేసింది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ రేషియో 120 శాతం దాటితే, ప్రీమియంకు మించిన అదనపు ఖర్చును ట్రస్ట్, బీమా కంపెనీ చెరి సగం భరిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే 521 రకాల ప్రత్యేక సేవలకు అయ్యే ఖర్చును ముందుగా బీమా కంపెనీ చెల్లించి, ఆ తర్వాత ట్రస్ట్ నుంచి రీయింబర్స్‌మెంట్ పొందుతుంది.ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్), వర్కింగ్ జర్నలిస్ట్ స్కీమ్ మినహా రాష్ట్రంలోని మిగిలిన అన్ని కుటుంబాలు ఈ పాలసీకి అర్హులు. ఇప్పటికే పీఎంజేఏవై, ఎన్టీఆర్ వైద్యసేవ లబ్ధిదారులు కూడా ఇందులో చేరవచ్చు. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలోని సుమారు 1.63 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా

(మొదటి పేజీ తరువాయి)

రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహారావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే పక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో౹ నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# విదేశీ విద్యకు భరోసా 'కలలకురెక్కలు'

(మొదటి పేజీ తరువాయి)

లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# చదువుకు మీడియం అడ్డంకి కాదు

(మొదటి పేజీ తరువాయి)

అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రంథాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన




పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థులోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు.

# హెూంగార్డుల సంక్షేమమే ప్రాధాన్యం

## ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**-63వ హెూంగార్డు రైజింగ్ డే సందర్భంగా అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు**

**-ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సమర్థవంతం అని ఎస్పీ సందేశం**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**
హెూంగార్డుల ఆరోగ్యం, సంక్షేమమే ముఖ్యమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పేర్కొన్నారు. 63వ హెూంగార్డు రైజింగ్ డే సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. క్యాంపులో హెూంగార్డు సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్, గైనకాలజీ, పాప్ స్మియర్, బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, హిమోగ్లోబిన్ వంటి పలు ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించుకుని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు విధులను సమర్థవంతంగా నిర్వహించవచ్చని ఆయన అన్నారు.వైద్యుల బృందాన్ని ఎస్పీ పాటిల్ శాలువాలతో సత్కరించారు.అమీలియో హాస్పిటల్ ప్రతినిధి లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయని, రైతులు పురుగు కాటుకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, హెూంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, అమీలియో వైద్యులు, హెూంగార్డు ఆర్ఐ పోతలరాజు, జావేద్, నారాయణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు పనులకు వేగం

**ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక దృష్టి - కమిషనర్ పి. విశ్వనాథ్**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**
నగరంలోని గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు పనులను వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్వయంగా వెళ్లి పనుల పురోగతిని పరిశీలించారు.కమిషనర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతుండటంతో, దాన్ని నియంత్రించేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఇప్పటికే పలు రహదారుల విస్తరణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.గాయత్రీ ఎస్టేట్ కూడలిలో వాహనదారులు ఎదుర్కొంటున్న అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కూడలిని కుదింపు చేస్తున్నామని తెలిపారు. రాజ్ విహార్ వైపు 15 అడుగులు, సి-క్యాంపు వెళ్తున్న రహదారి వైపు 9 అడుగులు కుదింపు చేస్తున్నట్లు వివరించారు. సుమారు రూ. 28 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులను మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు.
కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాల అవరోధించాలి

**పండుగ వాతావరణంలా మెగా పేరెంట్స్ డే - ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి**





**ఎమ్మిగనూరు, డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరులోని గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కాలేజ్ మరియు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లలో నిర్వహించిన మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశమయ్యారు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని, వారు బాధ్యతగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వ్యాఖ్యానించారు. డిజిటల్ టెక్నాలజీని చదువుల కోసం మాత్రమే వినియోగించటానికి సూచిస్తూ దారితప్పించే విషయాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వం అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు పుస్తకాలు, బ్యాగులు, షూస్, యూనిఫార్ములు మరియు “డొక్కా సీతమ్మ భోజన పథకం” ద్వారా పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మొదటి గురువులు ఉపాధ్యాయులే అయినందున వారి సేవలను ఆయన ప్రశంసించారు.తరువాత చదువులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, ఎన్ సి సి మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు మరియు రాబోయే పరీక్షల్లో పూర్తిస్థాయిలో ప్రయత్నించి ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మిగనూరుకు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంక్ తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. తరువాత పాఠశాల మౌలిక సదుపాయాలు, క్రీడా సౌకర్యాలు మరియు ఇతర అవసరాలపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.





# పనిఒత్తిడితో సచివాలయ ఉద్యోగి మృతి

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 5,(రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలోని ఇందిరానగర్ వార్డు సచివాలయ ఉద్యోగి రాజారత్నం (41) పని ఒత్తిడి కారణంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. వార్డ్ వెల్ఫేర్, డెవలప్మెంట్ సెక్రటరీగా పనిచేస్తున్న ఆయనకు అదనంగా వార్డ్ అడ్మిన్ సెక్రటరీ, బీఎల్ఓ బాధ్యతలు కూడా అప్పగించారు. ఐదు రోజుల క్రితం ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించింది. స్థానిక సిబ్బంది ఆర్థిక సహాయంతో కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, కోలుకోలేక తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# నిరుద్యోగ భృతి హామీ వెంటనే అమలు చేయాలి

**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు డిమాండ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**
ఎన్నికల ముందు యువతకు నెలకు ?3000 నిరుద్యోగ భృతి అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం తీవ్రమైన మోసం అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో యువతను మభ్యపెట్టడానికి ఇచ్చిన ఈ హామీ, ఇప్పుడు పూర్తిగా రాజకీయ నాటకంగా బయటపడిందని మహేంద్ర నాయుడు విమర్శించారు. రెండేళ్లు గడిచిపోయినా ప్రభుత్వం హామీలపై ఒక్క స్పందన కూడా చూపకపోవడం యువత నిరాశను మరింత పెంచిందన్నారు.ప్రచారాలు, సభలు, ప్రకటనలు తప్ప ప్రభుత్వానికి యువత సమస్యలపై ఆసక్తి లేదని ఆయన అన్నారు.“రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా నిరుద్యోగులకు చేరలేదు. ఎన్నికల హామీని అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం పూర్తిగా బహిర్గతమైంది” అని మండిపడ్డారు.
మహేంద్ర నాయుడు డిమాండ్లు::నెలకు ?3000 నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలి
పథకానికి సంబంధించిన అర్హతలు, టైమ్‌లైన్, రిజిస్ట్రేషన్ విధానం వెంటనే ప్రకటించాలి
రెండు సంవత్సరాల ఆలస్యానికి పరిహారంగా పెండింగ్ మొత్తం యువతకు చెల్లించాలి
యువతను మోసం చేసినందుకు ప్రభుత్వం పబ్లిక్‌గా క్షమాపణ చెప్పాలిప్రభుత్వం వెంటనే స్పందించకపోతే యువత హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. “నిరుద్యోగులను మోసం చేసే రాజకీయాలను తిప్పికొడదాం” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్, హనోక్, రాజేశ్వరి, మహేంద్ర, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో మెగా ఉపాధ్యాయ తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 05 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలం కోటూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్3.0 నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బళ్ళాపురం మురళి , ప్రసంగిస్తూ పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం ఈ నాలుగు కలిస్తేనే విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి సాధించగలడని విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధిస్తే ఆ గ్రామం మండలం జిల్లా
రాష్ట్రము దేశము అభివృద్ధి పదములోకి వెళుతుందని తెలియజేశారు .విద్యార్థులు చాలా సులభంగా ఆటల ద్వారా విద్యను నేర్చుకోవడానికి ప్రభుత్వం టర్ల, ఎఫ్ ఎల్ ఎన్ జాదు పితార వంటి ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు చాలా సులభంగా పాఠాలు నేర్చుకోవడానికి ఉన్నాయని తెలియజేశారు. మన మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి గారు మరియు తిరుమల మేడం గారి ప్రోత్సాహంతో పాఠశాలను మరింత అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తామని పాఠశాలలో ఉపాధ్యాయులందరూ బాగా కష్టపడి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారని సమిష్టి కృషితో కోటూరు పాఠశాలను అభివృద్ధి పదంలోకి తీసుకు వెళ్తామని తెలియజేశారు . గౌరవనీయులు గ్రామ పెద్దలు చంద్రమౌళి గారు ప్రసంగిస్తూ ప్రభుత్వము విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నదని ఉచితంగా పుస్తకాలు సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనము ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం చేస్తున్నదని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాల లోనే చదివించాలని ప్రభుత్వ పాఠశాల ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ ముబీన్ తాజ్ , ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, శివకుమార్, షాహీన్ బాబు, రమేష్, వెంకటరమణ, ఉషారాణి ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**బీసీలకు 52% శాతం రిజర్వేషన్ విధానాన్ని**

**అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు జరుగు**

# బీసీ సదస్సు ను జయప్రదం చేయండి.

**మురళీధర్ రావు కమిషన్ సిఫారసుల మేరకు అమలు చేయాలి.**

**కుప్పం నియోజకవర్గం నుండి అన్ని వర్గాల బీసీ సమాజ నాయకత్వం, బహుజన ఉద్యమకారులు తరలిరండి.**

**బహుజన సేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి %హూవీ% శివకుమార్.**



**కుప్పం 05,డిసెంబర్ ( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్రాష్ట్రంలో... ప్రస్తుతం జరుగు ఎన్నికలకు ముందు మరియు అన్ని రంగాలలో 52 శాతం
మురళీధర్ రావు కమిషన్ సిఫారసుల మేరకు బీసీలకు రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని
డిమాండ్ చేస్తూ జరుగు బీసీ సదస్సుకు అన్ని వర్గాల బీసీ సమాజ నాయకత్వం.. బహుజన ఉద్యమకారులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.
స్థలం : అక్షయ ఫంక్షన్ హాల్, మదనపల్లె తేదీ:06-12-2025, సమయం: ఉ”10గంటల నుండి,
నిర్వహణ:బహుజన సేన- ఆంధ్ర ప్రదేశ్
వివరాలకు: 63023489499550582703

# నిరంతరం నేర్చుకోవడమే విజయ మార్గం







**చిప్పగిరి ,డిసెంబర్, 5, (రిపబ్లిక్ న్యూస్)** నిరంతరం నేర్చుకోవడమే విజయ మార్గమని ఎంపీడీవో అల్లా బకాస్ అన్నారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో శుక్రవారం కేజీబీవీ ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది, ఈ కార్యక్రమానికి ఎంఈఓ సావిత్రమ్మ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, కే డి సి సి చైర్మన్ రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, సర్పంచ్ దాసరి గోవిందరాజులు,జనసేన మండల కన్వీనర్ కే.చిరంజీవి, మాజీ ఎంపీటీసీ వైకుంఠం వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు భోగేశ్వర స్వామి జనార్ధన్ స్వామి, పాల్గొన్నారు, కేడీసీసీ చైర్మన్ కొండ రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని,ఉన్నత స్థానాల కోసం కష్టపడాలని కోరారు, టిడిపి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు టీచర్స్ మీదనే ఉందని, ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యత అందరిదీ అని కలిసి పని చేస్తే అద్భుత లక్ష్యాలు సాధించవచ్చు అని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు, సర్పంచ్ దాసరి గోవిందరాజులు మాట్లాడుతూ చిన్నప్పుడు విద్యను నేర్పించిన గురువులను ఎప్పుడూ మరచిపోకూడదని, మంచి మనసుతో చదువు మీద దృష్టి పెట్టాలని సూచించారు, జనసేన మండల కన్వీనర్ కే.చిరంజీవి మాట్లాడుతూ ఈ సమావేశం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని మన భవిష్యత్తు తరాలైన విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో మరియు ఉపాధ్యాయులతో నేరుగా ముచ్చటించడం గొప్ప అనుభూతి అని, స్కూల్లో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాసులు విద్యార్థులు నాణ్యమైన ఆధునిక విద్యను అందిస్తుందని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిస్తే పిల్లలు జీవితాలు మార్గదర్శకులు అవుతారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన కార్యక్రమం

**దేశవ్యాప్తంగా 4 లక్షల యూనిట్ల సేకరణ లక్ష్యంతో ముందుకు**

**కర్నూలులో మౌర్య ఇన్‌లో కార్యక్రమం నిర్వహణ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ హోటల్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ జోన్ సర్కిల్ మేనేజర్ ఎన్. కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 1200 శాఖల్లో ఒకేసారి రక్తదాన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 2007లో బ్యాంకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ప్రారంభ సంవత్సరం 4,000 యూనిట్లు సేకరించామని, 2013లో 61,000 యూనిట్లను ఒక్క రోజులో సేకరించడం ద్వారా గిన్నిస్ బుక్‌లో స్థానం దక్కిందని పేర్కొన్నారు. గత నెల నుండి వివిధ కళాశాలలు, సంస్థల్లో రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2024లో దేశవ్యాప్తంగా 3,60,000 యూనిట్ల రక్తాన్ని సేకరించామని, ఈ సంవత్సరం 4 లక్షల యూనిట్ల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. సేకరించిన రక్తాన్ని ఆపదలో ఉన్న రోగులకు అందజేస్తామని తెలిపారు. కర్నూలులో అక్షయ బ్లడ్ బ్యాంక్ తమకు సహకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అశ్విన్, శ్రీదేవి, విక్రమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

**అనంతపురం ఆత్మకూరు, డిసెంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్):**




ఆత్మకూరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో యందు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు పి యాలేరు ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ నరసింహారెడ్డి, డైట్ కాలేజ్ నుంచి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ రామకృష్ణ, ఇంగ్లీష్ లెక్చరర్ లక్ష్మీనారాయణ రెడ్డి,విచ్చేసి వారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు స్కూల్లో అందించే సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు ఈ సందర్భంగా తల్లిదండ్రులతో పిల్లల అభివృద్ధి కొరకు పలు సూచనలు చేశారు విద్యార్థి దశలో పిల్లలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు తెలిపారు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న వివిధ పథకాలను సేవలను తల్లిదండ్రులకు వివరించారు తల్లిదండ్రులు కూడా సూచనలను చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహారెడ్డి, డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమని, ఉపాధ్యాయులు అంతోని రెడ్డి, లలిత, సంధ్య, జయలక్ష్మి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మంచి నీటి పైపులైన్ ప్రారంభించిన యువ నేత గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి డిసెంబర్ 05 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి మండలం ఊటకల్లు గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి మంచినీటి పైపులైన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ముందుగా ఊటకల్లు గ్రామ ప్రజలు గుమ్మనూరు ఈశ్వర్ పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మంచినీటి పైపులైన్ ప్రారంభించి ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఎలక్షన్ టైం లో ఈ గ్రామానికి ప్రచారానికి వచ్చినప్పుడు ఊటకల్లు గ్రామం బీసీ కాలనీ నందు మంచినీటి సరఫరా లేదని చెప్పడంతో గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకు



వెళ్లడంతో ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే మంచినీటి పైపులైన్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు ఈసందర్భంగా ఊటకల్లు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఈ గ్రామం నుంచి ఎవ్వరైనా సరే సర్పంచ్ గా పోటీ చేసిన వారిని అందరూ కలిసికట్టుగా పనిచేసి సర్పంచ్ గా గెలిపించుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా బద్రివల్లి రమేష్ శ్రీరాములు సుబ్బారెడ్డి బాలకృష్ణ నాగేంద్ర గౌడ్ గోపాల్ శ్రీనివాసులు నాగార్జున పట్టణ ఉపాధ్యక్షుడు కొనకొండ్ల సూరి మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్ కోదండ ఊబిచర్ల సర్పంచ్ చితంబరి ఆయకట్ట సర్పంచ్ శ్రీనివాసులు శివ బాచుపల్లి మాజీ సర్పంచ్ వెంకటరాముడు నరసింహులు ధర్మాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి యంగన్నపల్లి సర్పంచ్ భరత్ రామానాయుడు నరేంద్ర యాదవ్ శేషప్ప రామాంజనేయులు యాదవ్ సుధాకర రఘు రామచంద్ర మద్దిలేటి తిమ్మప్పఊటకల్లు గ్రామ ప్రజలు మహిళలు అలాగే గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని 10 వ తేది నుండి రిలే నిరాహార దీక్షలు

**విద్యార్థులు, ప్రజా సంఘాలు, ప్రజలు, రాజకీయ పార్టీలు మద్దతుజేఏసీ ఇవ్వాలని పిలుపు**

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 5,(రిపబ్లిక్ న్యూస్)**

పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటించాలని విద్యార్థి యువజన ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన విద్యార్థి జేఏసీ కన్వీనర్ శేఖర్ నాయుడు , ఉదయ్,ఆదోని సాధన సమితి నాయకులు బతకన్న మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు నుండి ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ కూడలి నందు విద్యార్థి యువజన ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని ఈనెల 10 వ తారీఖు నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు వారు పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటిస్తే పశ్చిమ ప్రాంతంలో ఉండే ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండి విద్య, వైద్యం, సాగు, త్రాగునీరు, పరిశ్రమలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని, పశ్చిమ ప్రాంతంలో పేద




బడుగు బలహీన వర్గాల కుటుంబాలు సరైన ఉపాధి లేక చదువుకున్న చదువులకు తమ పిల్లలకు ఉద్యోగాలు లేక ప్రతి సంవత్సరం హైదరాబాద్,, బెంగళూరు గుంటూరు, ఇతర ప్రాంతాలకు తమ పిల్లలను వెంటబెట్టుకొని వెళు తున్నారని, కావున ఇటువంటి వలస కుటుంబాలు కూడా పరిశ్రమలు ఏర్పడితే వారు తమ ప్రాంతంలోనే పనులకు వెళ్తూ తమ కుటుంబాలను పోషించుకుంటారని కావున పశ్చిమ ప్రాంత ప్రజలు చిరకాల కోరిక అయిన ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తే అభివృద్ధి దశలో ఉండి వలసలను నివారించుకొని తమ పిల్లల కు మంచి విద్యా, వైద్యం అందుబాటులో ఉంటుందని ,ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు, ఆదోని నియోజకవర్గం లో ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదోని జిల్లా ప్రకటించి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈనెల ఎమ్మిగనూరులో 10- 12 - 2025 వ తారీకు నుండి ఆదోని జిల్లా సాధనకై జరుగు రిలే నిరాహార దీక్షలను విద్యార్థులు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ,రాజకీయ పార్టీలు ,మేధావులు అందరూ ఈ కార్యక్రమానికి వచ్చి ఆదోని జిల్లా సాధించేందుకు మీ అందరి మద్దతు ప్రకటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన సమితి జేఏసీ కో కన్వీనర్ కృష్ణ, రఘు, కాజా ,ఆఫ్రిద్, నాగరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## గుత్తి డీజిల్ షెడ్ 62వ వార్షికోత్సవం







**గుత్తి డిసెంబర్ 05 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి డీజల్ షెడ్ 62వ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులు గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు ముందుగా ఆయన కు ఘన స్వాగతం పలికారు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ గుత్తి రైల్వే డీజిల్ షెడ్ అధికారులు కార్మికులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ షెడ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు శుక్రవారం గుత్తి రైల్వే డీజిల్ షెడ్ 62వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు షెడ్ ఏర్పాటై 62 సంవత్సరాలైనదని అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని కొనియాడారు

## క్రీడల్లో అనంత మెడికోలు విజయాలు స్ఫూర్తిదాయకం

**యువ డాక్టర్లను అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం. విజయ శ్రీ**

**హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎల్ సుబ్రమణ్యం**

**అనంతపురం క్రీడలు,**
**డిసెంబర్ 05,(రిపబ్లిక్ న్యూస్):**



రాజమండ్రి జి.ఎస్.ఎల్ మెడికల్ కళాశాలలో గత నెల 28 నుంచి 30 వరకు నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27 వ అంతర కళాశాల రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల మెడికోలు వాలీబాల్ , చెస్, ఫుట్ బాల్, టెన్నిస్ పోటీలలో తమ ప్రతిభా పాటవాలతో యూనివర్సిటీ స్థాయిలో చెస్ పోటీలలో తృతీయ బహుమతిని సాధించడం జరిగింది. క్రీడలలో రాణిస్తున్నందుకు మెడికల్ కళాశాలకు గర్వకారణమని, క్రీడలలో అద్భుతమైన విజయాలను సాధిస్తున్న మెడికల్ విద్యార్థులను అభినందిస్తు న్నామన్నారు. కళాశాల మనకేమిచ్చిందని కాదు కళాశాలను రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో ఏవిధంగా నిలబెట్టాలనే ఆకాంక్షతో కష్టపడుతున్న విద్యార్థులు ఉండడం మా కళాశాల అదృష్టమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ శంకర్,ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్ లు మాట్లాడుతూ క్రీడలలో కూడా మునుపెన్నడూ లేనంత అభివృద్ధిని చేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి అవకాశాలను ఇచ్చి ప్రోత్సహిస్తున్న అనంత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ గారి కృషి ఈ విజయాలకు కారణమని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ ఎం నరసింహ నాయక్ ను విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతూ విజయాలను సాధించే విధంగా తయారు చేయడం అభినందనీయమనీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయశ్రీ తెలిపారు. చెస్ పోటీలో తృతీయ బహుమతి సాధించిన బి దీపక్, లోకేష్ నాయక్, యు అరుస్, విశాల్ ధనుష్, తదితర వైద్య విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ, సూపరింటెండెంట్ ఆచార్య కె ఎల్ సుబ్రమణ్యం ,వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ ఆచార్య షారోన్ సోనియా, డాక్టర్ తెలుగు మధుసూదన్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు ఆచార్య డాక్టర్ ఎస్. ఉమా మహేశ్వరరావు, డాక్టర్ వరదరాజులు, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశినాయుడు, డాక్టర్ పునర్జీవన్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ సుమన గోపీచంద్,డాక్టర్ లలిత భవాని, ఫిజికల్ డైరెక్టర్ ఎం నరసింహ నాయక్ అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని పోటీలలో పాల్గొని మరిన్ని బహుమతులను సాధించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రోత్సహించారు.

## మోడల్ పాఠశాలలో మెగా పిటిఎం కార్యక్రమం

**పాల్గొన్న రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**








**గుత్తి డిసెంబర్ 05 : (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురము జిల్లా గుత్తి పట్టణంలో ఏపి మోడల్ పాఠశాల లో శుక్రవారం ప్రిన్సిపల్ డి.ప్రశస్త కుమారి మరియు స్కూల్ విద్యాకమిటి చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మెగా పిటిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏపీ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ముందుగా ఏపి మోడల్ స్కూల్ కు పిఎంఎస్ఎస్ నిధులు సాయంతో 11 లక్షలు రూపాయలతో ప్లే గ్రౌండ్ కు మరియు ఎపి ఎస్ ఎస్ నిధులు కింద 15 లక్షల రూపాయలతో ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ మరమ్మతులుకు విడుదల చేసిన భూమి పూజ చేసి శిల ఫలకం ఆవిష్కరం చేయడం జరిగింది. అనంతరం పిటీఎం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సమాజ భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధిస్తుంది అని గట్టిగా నమ్మే దార్శనిక నాయకత్వం ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విద్యా సంస్కరణల్లో విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టిందని,దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో ఈ రోజు మెగా టీచర్స్ మీటింగ్‌ను నిర్వహించడం రాష్ట్ర విద్యావ్యవస్థలో కొత్త ఒరవడి సృష్టించిందని, కూటమి ప్రభుత్వం మెగా పిటిఎం 1.0 మరియు 2.0 కార్యక్రమాలను దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని,మెగా పిటిఎం 3.0లో మీ బిడ్డ - మా బాధ్యత నినాదంతో ముందుకు పోతున్నాం అని,కూటమి పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో కొత్త వెలుగు నింపుతున్నామని ప్రభుత్వ స్కూల్ లలో సన్న బియ్యంతో మంచి పౌష్టికాహారం అందించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలియచేయడం జరిగింది. గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాల వల్ల బలహీన పడిన వ్యవస్థను గాడిలో పెట్టేందుకు విద్యామంత్రి నారా లోకేష్ రేయింబళ్లు కృషి చేస్తున్నారని,పిల్లల బంగారు భవిష్యత్తు కోసం మేమున్నాం అనే నినాదంతో తల్దిదండ్రులకు భరోసా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ ఎంకే చౌదరి,ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన,మోడల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్,రాష్ట్ర నాయకుడు దిల్ కా శీన,లాయర్ సోము,రైటర్ రామకృష్ణ, బీసీ కాలనీ రామకృష్ణ మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా,ఎండిఓ ప్రభాకర్ నాయక్, ఎంఈఓ లు రవి నాయక్,మనోహర్, ఊబి చర్ల సర్పంచ్ చితంబరి ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు జంగాల సుంకన్న సుధాకర్ నాయుడు లచ్చానా పల్లి సుంకన్న మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు,గుత్తి మండలం ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు,ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి పైపులైన్ ప్రారంభించిన యువ నేత గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి డిసెంబర్ 05 (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి మండలం ఊటకల్లు గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి మంచినీటి పైపులైన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ముందుగా ఊటకల్లు గ్రామ ప్రజలు గుమ్మనూరు ఈశ్వర్ పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మంచినీటి పైపులైన్ ప్రారంభించి ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఎలక్షన్ టైం లో ఈ గ్రామానికి ప్రచారానికి వచ్చినప్పుడు ఊటకల్లు గ్రామం బీసీ కాలనీ నందు మంచినీటి సరఫరా లేదని చెప్పడంతో గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే మంచినీటి పైపులైన్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు ఈసందర్భంగా ఊటకల్లు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.అలాగే గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఈ గ్రామం నుంచి ఎవ్వరైనా సరే సర్పంచ్ గా పోటీ చేసిన వారిని అందరూ కలిసికట్టుగా పనిచేసి సర్పంచ్ గా గెలిపించుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా బద్రివల్లి రమేష్ శ్రీరాములు సుబ్బారెడ్డి బాలకృష్ణ నాగేంద్ర గౌడ్ గోపాల్ శ్రీనివాసులు నాగార్జున పట్టణ ఉపాధ్యక్షుడు కొనకొండ్ల సూరి మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్ కోదండ ఊబిచర్ల సర్పంచ్ చితంబరి ఆయకట్ట సర్పంచ్ శ్రీనివాసులు శివ బాచుపల్లి మాజీ సర్పంచ్ వెంకటరాముడు నరసింహులు ధర్మాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి యంగన్నపల్లి సర్పంచ్ భరత్ రామానాయుడు నరేంద్ర యాదవ్ శేషప్ప రామాంజనేయులు యాదవ్ సుధాకర రఘు రామచంద్ర మద్దిలేటి తిమ్మప్పఊటకల్లు గ్రామ ప్రజలు మహిళలు అలాగే గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## “జగన్ శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు” -కూటమి నేతల తీవ్ర విమర్శలు

**ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి డిసెంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**




తాడేపల్లిలో క్లోజ్డ్ డోర్స్ మధ్య జగన్ మోహన్ రెడ్డి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కూటమి నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. శ్రీవారి పవిత్రతపై అనుచిత వ్యాఖ్యలు చేసి భక్తుల మనో భావాలను దెబ్బతీసే కార్యక్రమం వైసీపీ నేత నడుపుతున్నారని వారు ఆరోపించారు.

జగన్ డిక్షనరీలో నిజాయితీ, చిత్తశుద్ధి లాంటి పదాలు లేవన్నట్టే ఆయన ప్రవర్తిస్తున్నా రని విమర్శకులు మండిపడ్డారు. ఓటమి పై పశ్చాత్తాపం లేకుండా రాష్ట్ర అభివృద్ధినిఅడ్డుకోవడమే జగన్ లక్ష్యమని వారి వ్యాఖ్య.చంద్రబాబు స్పీకర్ పోడియం ముందు నేలపై కూర్చుని రైతులకు అనుకూలంగా పోరాటం చేసినప్పుడు, అప్పట్లో రైతుల సమస్యలను పట్టించుకోని జగన్ నేడు “మొసలి కన్నీరు” కారుస్తున్నా రని కూటమి నేతలు ఎద్దేవా చేశారు.రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్, వ్యవసాయ పనిముట్లపై వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ సబ్సిడీలు ఇవ్వలేదని, ఏ ఒక్కసారి మార్కెట్ యార్డు సందర్శించ లేదని వారు ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేసిన 6 నుండి 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే ఘనత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. అదే సమయంలో, వైసీపీ పాలనలో రైస్ మిల్లర్లు, గోనెసంచుల దగ్గర వసూళు జరిపి అవి తాడేపల్లి ప్యాలెస్ వరకూ వెళ్లాయని కూటమి ఆరోపిస్తోంది. రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల బారిన పడేసి ఇప్పుడు సాక్షి పత్రిక ద్వారా తప్పుడు ప్రచారాలను చేస్తున్నారని విమర్శించారు.

# నాలుగు గోడల మధ్యే దేశ భవిష్యత్ నిర్మితం: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ టౌన్: నందిగామ నెహ్రూ నగర్‌లోని మండల పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం నిర్వహించిన మెగా పేరెంట్స్‌టీచర్స్ సమావేశాలలో ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్స్‌కు కారణమైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోని నాలుగు గోడల మధ్యే నిర్మాణం పొందుతుందని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించడం ముఖ్యమని చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం కూటమి ప్రభుత్వ తొలి లక్ష్యమని సౌమ్య చెప్పారు. విద్యతో పాటు నాణ్యమైన బట్టలు, బ్యాగులు, పోషకాహారంతో కూడిన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా చదువుతున్న ప్రతి పిల్లవాడికి తల్లుల ఖాతాలో నేరుగా ?15,000 జమ అవుతుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు ఇప్పటి పరిస్థితుల్లో ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోనివని, విద్యార్థులు టెక్నాలజీని అభివృద్ధి సాధనంగా ఉపయోగించుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను తరచూ గమనించాలని సూచించారు. (స్టూడెంట్%-%పేరెంట్‌టీచర్‌ప్రభుత్వం) అందరూ కలిసి కృషి చేస్తేనే మంచి సమాజం సాధ్యమని చెప్పారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కట్టుబాటు - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





## కన్నెవీడులో మెగా పీ-టీ సమావేశం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**

వత్సవాయి మండలంలోని కన్నెవీడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “విద్య ప్రతి కుటుంబ భవిష్యత్తుకు పునాది. ప్రభుత్వం విద్యా రంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి పాఠశాలల అభివృద్ధికి విశిష్టమైన చర్యలు చేపడుతోంది. విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందేందుకు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ లెర్నింగ్, నైపుణ్య వృద్ధి కార్యక్రామాలను విస్తృతంగా అమలు చేస్తున్నాం” అని తెలిపారు.

తల్లిదండ్రులుఉపాధ్యాయులుపాఠశాల పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే విద్యార్థుల భవిష్యత్తు మరింత ప్రకాశవంతం అవుతుందని వ్యాఖ్యానించిన ఆయన, కన్నెవీడు పాఠశాలని ఆదర్శ విద్యాసంస్థగా మార్చేందుకు వ్యక్తిగతంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, %MEO% నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కర్నాటి రఘు, మాజీ సర్పంచ్ కర్నాటి వెంకటరావు, సొసైటీ అధ్యక్షులు కర్నాటి శంకరరావు, యువత ప్రధాన కార్యదర్శి అదిమళ్ల రమేష్ బాబు, విద్యా కమిటీ చైర్మన్ కొల్లూరి పుల్లారావు, ఎంపీటీసీ లవాడియా లక్ష్మి, మంగతా నాయక్తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగలా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

**విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి**

**రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసింది**

**ప్రతి ఒక్క తల్లిదండ్రులు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం 3.%హా% లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 05,(రిపబ్లిక్ న్యూస్):**

ఆత్మకూరు మండల కేంద్రంలోని పీఎంశ్రీ పాఠశాల అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.%హా% (మెగా పిటిఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు మేళతాలలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు, ఆర్.ఓ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో మొక్కను నాటి నీరు పోశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వారు తయారు చేసిన గుడారం, షూ రాక్, తాళ్లతో వేసే వివిధ ముడులను పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన సైన్సు, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ నమూనాలను పరిశీలించడం జరిగింది. లైబ్రరీ పరిశీలించారు. అనంతరం మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపనతో మెగా పిటిఎం 3.%హా% కార్యక్రమం ప్రారంభమైంది.

**ప్రభుత్వం పాఠశాలలలో మెరుగైన వసతులు**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ 3.%హా% ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య సహృద్భావ మంచి వాతావరణం ఏర్పాటుతో వారి తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా స్థాయి, ఆరోగ్యం, స్పోర్ట్స్ తదితర అంశాలలో ఏ విధమైన స్థాయిలో ఉన్నారని అవగాహన కల్పించడం జరుగుతోందని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వారు హెూమ్ వర్క్, స్టడీ చేసేలా చూడాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని, అలానే పుస్తకాలు, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్, షూ, యూనిఫాం, పుస్తకాలు, బ్యాగ్ తదితర వాటిని విద్యార్థులకు అందించడం జరుగుతోందన్నారు. ఈ పాఠశాలలో పలు అభివృద్ధి, పిల్లలకు అవసరమైన పనులకు పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం మంచి నాణ్యమైన, రుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుతో సన్న బియ్యంతో అందించడం జరుగుతోందని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు పెద్ద పీట వేసి పాఠశాలలలో, కళాశాలలలో అనేక సదుపాయాలు, సంస్కరణలు తెచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పిల్లలు చదువుపై బాగా దృష్టి పెట్టి వృద్ధిలోకి రావాలని, వారికి ఏ రంగంలో రాణించాలని ఉంటే దాని సాకారం కోసం కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తాను పాఠశాలలో చదువుతున్న సమయంలో మా అమ్మ ప్రతి రోజు ఒక గంట నేను ఎం చదువుతున్నానో చూసుకునేది.. మా అమ్మ చూపించిన శ్రద్ధ వల్ల నేను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. పలువురు విద్యార్థిని విద్యార్థులు కలెక్టర్ సందేశం స్ఫూర్తిగా తీసుకుని తాము బాగా చదువుకుంటామని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం రాసిన వింగ్స్ ఆఫ్ ఫైర్ ఎంతో స్ఫూర్తిదాయకం అని, సైంటిస్ట్ నుండి రాష్ట్రపతిగా ఎదిగారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి.. రాబోయే కాలంలో ఏవిధంగా ముందుకు తీసుకెళ్లలో ప్రతి రోజు కొంత సమయం తల్లిదండ్రులు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పలు ప్రశ్నలు, సందేహాలను అడగగా, జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. తన అనుభవాలను తెలిపారు. విద్యార్థులు ఒక్కొక్కరికి ఒక్కో నైపుణ్యం ఉంటుందని, వాటికి పదును పెట్టి ముందుకు తీసుకువెళితే వారు కోరుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు చక్కగా అన్ని విషయాలు నేర్చుకోవాలని సూచించారు. వీలైనంత వరకు మనకు తెలిసిన వారి నుంచి మంచి విషయాలు నేర్చుకుని భవిష్యత్ లో మనం అనుకున్న దానిని సాధించవచ్చన్నారు. ఏపీజే అబ్దుల్ కలాంని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిపి హేమలత మాట్లాడుతూ విద్యతోనే జీవితం బాగుంటుందని, బాగా చదువుకోవాలని అన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పాఠశాల ప్రగతి నివేదికను సభకు తెలియజేశారు. 10వ తరగతికి సంబంధించి 100 రోజుల యాక్షన్ ప్లాన్ వివరించారు. పూర్వ విద్యార్థులు, దాతలు ఎంతగానో పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నారు. తమ పాఠశాల నుండి చాలా మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. పీఎం శ్రీ ఉన్నత పాఠశాల అయినందున ఫైనాన్సియల్ అండ్ బ్యాంకింగ్ ఎడ్యుకేషన్ కోర్సు, ఎలక్ట్రానిక్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జాతీయ స్థాయి ఫుట్ బాల్ లో పోటీలలో పాల్గొననున్న విద్యార్థిని విష్ణు ప్రణవి మన పాఠశాల నుండి ఉండడం ఎంతో సంతోషదాయకం అని హెచ్ఎం అన్నారు. పిల్లలు పలు పద్యాలను తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆలపించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ గారు ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేశారన్నారు. అబ్బాయిలకు 21సం.లు.. అమ్మాయిలకు 18 సం. లు నిండినప్పుడు మాత్రమే పిల్లలకు వివాహం చేయడానికి వారి శరీరం, ఆరోగ్యం సహకరిస్తుందని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాఠశాల హెచ్ఎం ప్రతిజ్ఞ చేయించారు. పదవ తరగతి విద్యార్థి విశ్వేశ్వర సాయి తల్లి మాట్లాడుతూ తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇంటిలో చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఇందులో భాగంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ ఆటలు పోటీల్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలను సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి అందచేశారు. అనంతరం అందరూ విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మీదేవి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బొమ్మయ్య, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపిపి హేమలత, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణ, ఎంపిడిఓ లక్ష్మి నరసింహ, ఎంఈఓ1 నరసింహ రెడ్డి, ఎంఈఓ2 రామాంజనేయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీవిద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి దినోత్సవం జరుపుకున్న శ్రీ రిషి పాఠశాల విద్యార్థులు.




**ఓబులవారిపల్లి డిశంబర్ 5రిపబ్లిక్ న్యూస్.**మట్టే మాణిక్యం అలనాడు పెద్దలు అంటున్న మాటలు నూటికీ నూరుపాళ్లునిజం అని శ్రీ రిషి ఇ. ఎం. యు. పి. పాఠశాల కరెస్పాండెంట్ యువరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాల లో మట్టి దినోత్సవం కార్యక్రమంను పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఘనంగా జరిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలుమానవ శ్రేయస్సు కోసం నేల నాణ్యత యొక్క ప్రాముఖ్యత అవగాహన కోసం కల్పించడం కోసం ప్రపంచ మట్టి దినోత్సవాన్ని మా విద్యార్థుల చేత నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దినోత్సవం ఏర్పాటు ప్రతిపాదకాల్లో ఒకరైన థాయిలాండ్ 9వ రాజు కింగ్ భూమి బోల్ అదల్ ఎడిస్ పుట్టినరోజు గుర్తుగా డిసెంబర్ 5వ తేదీన ఐక్యరాజ్యసమితి 2013లో ప్రకటించినది. మొదటిసారి 2014లో జరుపుకున్నారన్నారు.ఇది నేలల యొక్క ఆరోగ్యం సుస్థిర నిర్వహణపై దృష్టి పెడుతుందన్నారు.మనందరికీ స్వతంత్ర దినోత్సవం,వాలెంటైర్స్ డే వంటిరోజులు తెలుసు కానీ ప్రపంచ మట్టి దినోత్సవం ఒకటుంటుందని మనకు ఇంతవరకు తెలియదన్నారు. ఈ మట్టి దినోత్సవం ఎంతో ప్రాముఖ్యమైనది.మట్టి వలన మనకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఈ మట్టిలో నుంచి మనకు ఆహార పదార్థాలను పండించడం జరుగుతున్నది.కాబట్టి మట్టి యొక్క ఆవశ్యకతను గురించి మా విద్యార్థుల చేత ఈ మట్టి దినోత్సవం నిర్వహించడంసంతోషంగా ఉందన్నారు హెచ్ఎం దామోదర్ వల్లి మాట్లాడుతూ విద్యార్థుల చేత రకరకాల మట్టిని సేకరించి వాటి యొక్క ఉపయోగాల గురించి క్లుప్తంగా వివరించి ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా విద్యార్థుల చేత ఎంతో గొప్పగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# గుంతలు పూడ్చి రోడ్డు మరమత్తులు చేపించిన డి ఆర్ సి సభ్యుడు తల్లెం.






**ఓబులవారిపల్లి డిసెంబర్ 5రిపబ్లిక్ న్యూస్.**
గత కొద్దిరోజులుగా దంచికోడుతున్న దిత్వ తుఫాను వల్ల కడప చెన్నై కనెక్టివిటి ఓబులవారిపల్లి కి వెళ్లేందుకు తారు రోడ్డు వేయడం జరిగింది మండల అభివృద్ధి కార్యాలయం,మండల రెవిన్యూ కార్యాలయం ఆనుకొని రైల్వే అండర్ బ్రిడ్జి పనులు జరుగు తుండటం వలన ప్రభుత్వ కార్యాలయం దగ్గర సుమారు 200 మీటర్ల తారురోడ్డు లేక మట్టి రోడ్డు కావడం తూఫానుతాకిడికి ప్రమాదకర గుంతలు పడి ఈరోడ్డు అత్యంత దారుణంగా మారింది, ఈరోడ్డుగుండ నిత్యం వందల ద్విచక్ర, కార్లు, లారీలు ట్రాక్టర్లు సైకిళ్ళు తిరగడం వలన గుంతలు పడ్డ ఈరోడ్డు ప్రజలకు అసౌకర్యం గ మారడంతో ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న డి ఆర్ సి సభ్యుడు,వై యస్ ఆర్ సి పి రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి రైల్వే అధికారులతో మాట్లాడి స్థానిక సర్పంచ్ నూక జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మరమత్తులు చేపట్టారు లారీ తో కంకర తొలించి జెసిబి తో లెవెల్ చేయించి గుంతలను పూడ్చించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా తాత్కాలిక మరమత్తులు చేపట్టడం జరిగిందని రైల్వే అధికారులతో చేర్చించి పర్మినెంట్ రోడ్డు వేయిస్తానని ప్రజలకు సందర్బంగా గ హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధి.. తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):-** విద్యార్థుల విద్యాభివృద్ధిలో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకారం అందించాలని మండల విద్యాశాఖ అధికారి యశోద తెలిపారు. శుక్రవారం మండలంలోని భోజనం ప్రాథమిక పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ సముద్రాల శంకర్ అధ్యక్షతన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ఒక పండగ వాతావరణంలో ఘనంగా జరిగింది. సమావేశం పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో చిన్నారులు వేసిన ముగ్గులు, బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీనరసింహ విద్యార్థుల తల్లిదండ్రులకు పలు కీలక సూచనలు చేశారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య సమావేశం జరగడం వల్ల విద్యార్థుల ప్రవర్తన, విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవచ్చన్నారు. ఈ



సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా తన స్నేహితులైన మల్లికార్జున,రవి, నారాయణ లతో కలిసి మా తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ఎంఈఓ చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఇందులో భాగంగా పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రితో పాటు మధ్యాహ్నం కోసం ప్లేట్లు, వాటర్ బాటిల్లను ఎంఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వాసు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**కళాశాలలో ఘనంగా ఆత్మీయ సమావేశం**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా పురోగతి, కళాశాల అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. అలాగే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సదుపాయాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జీవీ రఘునాథరెడ్డి, మౌలాలి, కిరణ్, ప్రసాద్ , సురేష్ కుమార్ ,శివరామకృష్ణ, బాబా ఫక్రుద్దీన్, జయమ్మ, సర్వేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల బ్రాహ్మణపల్లె ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల కన్వీనర్ నాగిరెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 5, ( రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం రోజు ఓర్వకల్లు మండలం ఆ బ్రాహ్మణపల్లి గ్రామంలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను స్కూళ్లకు తప్పనిసరిగా పంపించాలి ఎందుకంటే ఈరోజుల్లో చదువు లేకపోతే ఎక్కడికి వెళ్లినా ఎవరు కూడా మన పిల్లలని చిన్న చూపు చూస్తారు కాబట్టి మనము ఎంత పని చేసినా పిల్లల కోసమే కాబట్టి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని నేను మనసు పూర్తిగా కోరుకుంటున్నాను ఎందుకంటే ఎక్కడికి వెళ్లినా కూడా ఏదో ఒక జాబు చేసుకుంటూ వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడతారు ఇది ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలను చదివించాలి మండల కన్వీనర్ డి.నాగి రెడ్డి , ప్రధాన కార్యదర్శి రామ భూపాల్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఓబులవారిపల్లె జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయసమావేశం.











**ఓబులవారిపల్లి డిసెంబర్ 5 రిపబ్లిక్ న్యూస్.**
ఉపాధ్యాయులుతల్లిదండ్రుల సమన్వయ సమ్మేళనమే పిల్లల భవిష్యత్ కు బంగారు బాటని,రాష్ట్ర ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ అన్నారు,శుక్రవారం మండలం లోని ఓబులవారిపల్లిజిల్లాపరిషత్ఉన్నత పాఠశాల, ఎ. పి. ఆర్. గురుకుల పాఠశాల లలో ఉపాధ్యాయులు, నిర్వహించిన పిల్లల తల్లి, ధండ్రుల ఆత్మీయ సమావేశాల కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సి పి శ్రీకృష్ణ ఎమ్మెల్యే కి శాలువ కప్పి సన్మానించారు,పిల్లల తల్లి, దండ్రులను ఉద్దేశించి అరవ శ్రీధర్ మాట్లాడుతూ పిల్లలు పాఠశాలలో ఎలా చదువుకుంటున్నారు, ఇంట్లో ఎలా ప్రవర్తిస్తున్నారు అన్న విషయాలపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. కనీసం రెండు మూడు నెలలకు ఒకసారైనా పాఠశాలను సందర్శించి టీచర్లతో మాట్లాడాలని, దీనివల్ల పిల్లల ప్రగతి స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు.పిల్లలు ఎక్కువ సమయం పాఠశాలల్లోనే గడుపుతారు కాబట్టి, వారి ఆసక్తులు, అభిరుచులు, విద్యపై శ్రద్ధ గురించి ఉపాధ్యాయులకు మంచి అవగాహన ఉంటుందని అరవ శ్రీధర్ అన్నారు. ప్రతి విద్యార్థి చదువు తో పాటు, క్రీడలు, ఇతర రంగాల్లో కూడా మెరుగైన ప్రతిభ చూపగలరని, తల్లిదండ్రులు పిల్లల ఆసక్తి ఏ దిశలో ఉందో గుర్తించి ఆ దిశలో ప్రోత్సహించాలని సూచించారు.
అలాగే విద్యాశాఖ మంత్రి లోకేష్ మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనపై ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గా పేరు మార్చడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. భోజన వసతిపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతులపై పిల్లల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం అవసరమని సూచించారు. కార్యక్రమం చివరలో బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞను అందరితో చేయడం జరిగింది . ఉపాధ్యాయుడు కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను ముఖ్యంగా పదవ తరగతి రోజుల ప్రణాళికను తప్పకుండా పాటించాలని విద్యార్థిని ఇంటి వద్ద ఉండనీ కుండా స్కూల్ కు పంపించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా 3.0లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార, నరసింహారెడ్డి , శ్రీహరి, తల్లిదండ్రులు, విద్యార్థులు యన్ డి ఏ కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడివేముల సచివాలయం ఉద్యోగులతో సమీక్ష సమావేశం పాణ్యం ఎమ్మెల్యే



**గడివేముల ప్రతినిధి, డిసెంబర్ 5, ( రిపబ్లిక్ న్యూస్)**



శుక్రవారం రోజు,గడివేముల మండల కేంద్రం, ఎంపిడిఓ కార్యాలయం, మండల పరిధిలోని గ్రామ సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని,గ్రామ%శీ%లో కూటమి నాయకులతో సహకరించి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇచ్చే పథకాలు ప్రతి ఒక్కరికి చేయాలని అన్నారు

# ఓర్వకల్లు మండలంలో యువకుడు ఆత్మహత్య

## - ప్రేమ వివాహాన్ని తల్లిదండ్రులు అంగీకరించక మనస్తాపం




**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 5, ( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణా జిల్లా, జోగులంబ గద్వాల్ జిల్లా, ఎర్రవలి మండలం, వేముల గ్రామానికి చెందిన జై కుమార్, వయసు 25 సం!!లు, తండ్రి మల్దకల్ అను వ్యక్తి, అదే గ్రామానికి చెందిన స్వర్ణ అనే అమ్మాయిని ప్రేమ వివాహము చేసుకొని, ఓర్వకల్లు మండలము లో పవర్ ప్రాజెక్ట్ లో కూలి పనులు చేసుకుంటూ శకునాల గ్రామము లో నివాసముడేవారు అని, జై కుమార్ తల్లిదండ్రులు వారి ప్రేమ వివాహము ను అంగీకరించనందున మనస్తాపం చెంది శుక్రవారంనాడు సాయంత్రం జై కుమార్ పని ముగిసిన తరువాత, మనస్తాపం తో ఫోన్ స్విచ్ ఆఫ్చెలిపారు చేసి, గుమ్మితమ్ తండా దగ్గర, రోడ్ పక్కన గల నీళ్ళ బావిలో దూకి చనిపోయినాడు అని మృతుడి భార్య స్వర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చెప్పట్టడము అయినది. ఎస్సై సునీల్ కుమార్ తెలిపారు



# నిన్న కాంగ్రెస్ నేడు బి ఆర్ ఎస్

**హత్నూర :05 డిసెంబర్ 2025 (రిపబ్లిక్ న్యూస్)**
కొన్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఈరోజు భారీ షాక్ తగిలింది అని చెప్పుకోవచ్చు కాంగ్రెస్ పార్టీ నుండి భారీ ఎత్తున యూత్ కాంగ్రెస్ పార్టీ లో మేము ఉండలేము అని ఈరోజు బి అర్ ఎస్ లోనికి వస్తున్నాము అని యూత్ అందరూ మీడియా ముందు వాపోయారు మళ్ళీ మా సొంత గూటికి వచ్చినందుకు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నాము అని ఆనందాన్ని పంచుకున్నారు



# మెగా టీచర్స్ తల్లిదండ్రుల సమావేశం
## విద్యార్థులే గ్రామాలకు పట్టుకొమ్మలు



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 5, ( రిపబ్లిక్ న్యూస్)**



శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓర్వకల్ యందు నిర్వహించిన మెగా టీచర్స్ తల్లిదండ్రుల సమావేశము 3.%o% ను పాఠశాల %HM% పి రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ ప్రోగ్రాముకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవనీయులు జిల్లా ఆరోగ్య కోఆర్డినేటర్ డాక్టర్ జెఫ్రుల్లా ,ఎంపీడీవో వై.నాగ అనసూయ హాజరై తమ సందేశాన్ని ఇవ్వడము జరిగింది. ఈ సమావేశంలో జడ్పిటిసిశ్రీ రంగనాథ్ , ఎంపీపీ తిప్పన్న, గ్రామ పెద్దలు ఎం. రాంభూపాల్ రెడ్డి ,మండల కన్వీనర్ నాగిరెడ్డి , ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. ఇందులో %HM% తన స్కూలు లో అభివృద్ధిని,%ooఎ% పిల్లలకు 100రోజుల యాక్షన్ ప్లాన్ కు పేరెంట్స్ సహకారాన్ని వివరించిరి.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ను పేరెంట్స్ ను ఆకట్టుకున్నారు.

# కిసాన్ అగ్రిమార్ట్ సేవలను రైతు సోదరులు వినియోగం చేసుకోండి



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 5, ( రిపబ్లిక్ న్యూస్)**

శుక్రవారం ఓర్వకల్లు మండలంలోని స్థానిక కెనరా బ్యాంక్ ఎదురుగా కిసాన్ అగ్రి మార్ట్ స్టోర్ ను మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మధుమతి, అగ్రియన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రఘుమూర్తి రెడ్డి చేతుల మీదుగా కిసాన్ అగ్రిమార్ట్ స్టోర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సోదరులకు కావలసిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయంతో పాటు రైతులకు భూసార పరీక్షలు మరియు పంటకు సంరక్షణ చర్యలపైన అవగాహన కల్పించడానికి సదస్సులు కూడా ఏర్పాటు రైతులను చైతన్యం చూసి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి రావడానికి సూచనలు సలహాలు రైతులకు అందజేస్తామని తెలియజేశారు. తదనంతరం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మధుమతి స్టోర్ లో ఉన్న ఎరువు బస్తాలను రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ అగ్రి మార్ట్ ప్రొప్రైటర్ పి శేషు రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెగా తల్లి-దండ్రుల ఉపాధ్యాయుల సమావేశం 3.0 కు హాజరైన అబ్కారీ డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్.(డి.యెస్.పి)




**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 5, ( రిపబ్లిక్ న్యూస్)**



శుక్రవారం,ఓర్వకల్లుమండలంనన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోప్రధానోపాధ్యాయురా లు నిర్మల వసంత కుమారి అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో అబ్కారీ శాఖ టాస్క్ పోర్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ రామ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత టెక్నాలజీ వాడుకపై పర్యవేక్షణ చేయాలనీ, విద్యార్థులు లక్ష్యాన్ని ఎన్నుకోవడంలో సరియైన మార్గదర్శకం అందించాలని తల్లి దండ్రులకు సూచించారు.ఉపాధ్యాయులు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేసి విద్యార్థుల ప్రవర్తన, హాజరు, నైపుణ్యాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు తెలియ జేశారు.తల్లిదండ్రులతో కలిసి ఇంటరాక్టివ్ సెషన్లలో పాల్గొన్నారు. తల్లుల కోసం రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జాతీయ స్థాయిలో లక్నో నగరంలో వారం రోజుల పాటు నిర్వహించిన నేషనల్ జంబోరీకి మన పాఠశాల నుండి ఆంగ్ల ఉపాధ్యాయుడు మరియు స్కౌట్ మాస్టర్ చెక్కల మద్దులేటి, 7(ఏడు) మంది విద్యార్థులు హాజరవడం మన స్కూల్ కు గర్వకారణమని, కబడ్డీ పోటీలో ఒక విద్యార్థి జాతీయ స్థాయి కి ఎంపిక కావడం, సదరన్ ఇండియా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో మన విద్యార్థులు ఎంపిక కావడం ఉపాధ్యాయల కృషి వల్లే సాధ్యమైందని తల్లి దండ్రులు పేర్కొన్నారు. స్కౌట్స్ %ఆ% గైడ్స్ అడ్వాన్స్డ్ స్కౌట్ మాస్టర్ మద్దులేటి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు, పాఠశాలాభివృద్ధిపై చర్చ జరిగేలా రూపొందించబడిందని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమమే మెగా %PTM %3.0 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, పెద్దలు విశ్వేశ్వర రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జాకీర్, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, దాతలు, సీనియర్ సిటిజన్స్, కళాకారులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# "మీ డబ్బు - మీ హక్కు" జాతీయ అవగాహన కార్యక్రమం ప్రారంభం
## నిర్వీర్య ఖాతాలు, క్లెయిమ్ చేయని డిపాజిట్లు, షేర్లు, బీమా క్లెయిమ్లను నిజమైన హక్కుదారులకు చేరవేతే లక్ష్యం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**

దేశవ్యాప్తంగా నిర్వీర్య ఖాతాలు మరియు క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులను హక్కుదారులకు తిరిగి అందించడానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ "మీ డబ్బు మీ హక్కు పేరుతో అక్టోబర్డిసెంబర్ 2025 వరకు మూడు నెలలపాటు జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 4న గుజరాత్ గాంధీనగర్‌లో కేంద్ర మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు.

రాజ్యంలోని బ్యాంకులు, బీమా సంస్థలు, షేర్ మార్కెట్ సంస్థలు, పింఛను సంస్థల్లో క్లెయిమ్ చేయకుండా మిగిలిపోయిన ఖాతాలు/ఆస్తులపై హక్కు సాధించే ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆర్బిఐ, ఎస్ సి బి ఐ, ఐ ఆర్ డి ఏ ఐ, పి ఎఫ్ ఆర్ డి ఏ, ఐ ఈపీఎఫ్ వంటి నియంత్రణ సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి.నిర్వీర్య ఖాతాల్లో నిల్వ ఉన్న మొత్తం జనహక్కు ప్రభుత్వం స్పష్టంప్రజల్లో అవగాహనలేమితో పాత బ్యాంక్ ఖాతాలు, ఇన్సూరెన్స్ పాలసీలు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, పెన్షన్ ఫండ్‌లు, కార్పొరేట్ రిఫండ్లు వంటి ఆర్థిక ఆస్తులు సంవత్సరాల తరబడి క్లెయిమ్ కాకుండా ఉంటున్నాయి. ఈ తరహా మొత్తాలను తిరిగి పొందే విధానాలను సరళీకరించడం, డిజిటల్ టూల్స్ వినియోగంపై శిక్షణ ఇవ్వడం, రికార్డుల నవీకరణ, హక్కు ప్రక్రియను పారదర్శకంగా మార్చడమే ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

**క్లెయిమ్ చేయని డిపాజిట్ల కోసం ప్రత్యేక పోర్టల్స్**



ప్రజలు తమ పేరుమీద లేదా కుటుంబ సభ్యుల పేరుమీద ఉన్న క్లెయిమ్ చేయని ఆస్తులను తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్స్ అందుబాటులోకి తీసుకువచ్చింది.

**ఆర్బిఐ బ్యాంక్ డిపాజిట్లు**

ఎస్ సి బి ఐ పోర్టల్ షేర్లు/మ్యూచువల్ ఫండ్లు/డివిడెండ్లు
ఐ ఆర్ డి ఏ ఐ బీమా భరోసా ఇన్సూరెన్స్ క్లెయిమ్లు
పి ఎఫ్ ఆర్ డి ఏ పెన్షన్ ఎన్ పి ఎస్ ఖాతాలు
ఐ ఈపీఎఫ్ కంపెనీలకు సంబంధించిన రిఫండ్లు, షేర్లు

10 సంవత్సరాలుగా నిర్వీర్యంగా ఉన్న డిపాజిట్లు ఆర్బిఐ నిర్వహించే డి ఎ ఎఫ్ ఫండ్‌లో నిల్వ చేయబడతాయి. సంబంధిత ఖాతాదారులు లేదా వారి వారసులు కేవైసీ పత్రాలతో తమ బ్యాంక్ ద్వారా ఈ మొత్తాలను తిరిగి పొందవచ్చు.

**కర్నూలు జిల్లాలో 85.53 కోట్ల నిర్వీర్య డిపాజిట్లు**

జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్రరావు వివరాల ప్రకారం సెప్టెంబర్ 30, 2025 నాటికి ఆంధ్ర ప్రదేశ్‌లో 1,20,46,304 ఖాతాల్లో ?2,197.83 కోట్లు అన్ క్లైమేడ్ అమౌంట్. గా ఆర్ బి ఐ వద్ద ఉన్నాయి.

కర్నూలు జిల్లాలో 3,76,182 ఖాతాల్లో మొత్తం ?85.53 కోట్లు క్లెయిమ్ చేయకుండా నిల్వ ఉన్నాయి.
ప్రజలు తక్షణమే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి.

**"ప్రతి రూపాయి నిజమైన ఖాతాదారులకే చేరాలి"**
**కలెక్టర్ డా. ఏ. సిరి**

కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో "మీ డబ్బు మీ హక్కు" పోస్టర్‌ను కలెక్టర్ డాక్టర్ శ్రీమతి ఏ. సిరి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆమె
"ఇది ప్రజల ఆర్థిక హక్కులను రక్షించే కీలక కార్యక్రమం. బ్యాంకుల్లో నిర్వీర్యంగా ఉన్న ఖాతాల్లోని మొత్తాలను సరైన పత్రాలు సమర్పించి తిరిగి పొందవచ్చు. ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ హక్కు అయిన డబ్బును తిరిగి పొందాలి" అని పిలుపునిచ్చారు.
బ్యాంకర్లు, ఆర్థిక సంస్థలకు సూచనలు
జిల్లాలోని అన్ని బ్యాంకులు, సి ఎస్ పి లు, బీసి లు గ్రామాలు, వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి యు డి జి ఎం ఏ %ఆ% ఇతర పోర్టల్స్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలిక్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేయాలిప్రతి కస్టమర్‌కు "మీ డబ్బు మీ హక్కు" సందేశాన్ని చేరవేయాలికార్యక్రమంలో పాల్గొన్న వారుడి.ఆర్.వో వెంకటనారాయణమ్మ,యూనియన్ బ్యాంక్ జిల్లా అధికారి పాండే,ఏపీ గ్రామీణ బ్యాంక్ జిల్లా అధికారి జాబియుల్లా ఖాన్, కెనరా బ్యాంక్ జిల్లా అధికారి సురేష్,కోఆపరేటివ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంధ్య,గ్రీష్మ, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ నబీ రసూల్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతికి ప్రజల భాగస్వామ్యం అవసరం

### - మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలు
### -పదో తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానమే లక్ష్యం - 100 రోజుల ప్రణాళికపై విస్తృత చర్చ జరపాలి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో జిల్లా కలెక్టర్ పేర్కొంటూ, "ప్రజలు చైతన్యవంతులై ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలిబీ ప్రజల భాగస్వామ్యమే ప్రగతికి సోపానం" అని అన్నారు. ఈ నేపథ్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్‌ను ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడం లక్ష్యంగా, డిసెంబర్ 6 నుంచి అమలుకానున్న 100 రోజుల ప్రణాళికపై ఈ సమావేశంలో సమగ్ర చర్చ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా సి మరియు డి గ్రేడ్ విద్యార్థుల ప్రగతి, వారికి తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై



గురువులు, తల్లిదండ్రులు కలిసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల సిబ్బంది భాగస్వామ్యంతో వందరోజుల ప్రణాళిక అమలు కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చ జరగాలని, పదవ తరగతి చదువుతున్న ఏ ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా దృఢ చర్యలు ఈ సమావేశంలోనే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై తల్లిదండ్రులు స్పష్టంగా అభిప్రాయాలు తెలియజేయాలి అని అన్నారు. ఈ మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీటింగ్‌లో ప్రధానంగా క్రింది మూడు అంశాలపై చర్చ జరుగుతుందిప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపదో తరగతి 100 రోజుల ప్రణాళికనాణ్యమైన మధ్యాహ్న భోజనంకలెక్టర్ అన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రభుత్వ ప్రాధాన్యం

**విద్య వల్ల గుర్తింపు -మంచి భవిష్యత్ సాధ్యం**
**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**
**లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే సాధ్యం కానిది ఏదీ లేదు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**









ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోందని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీటింగ్‌లో పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులతో సంభాషించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు%-%విద్యార్థులు%-%తల్లిదండ్రుల మధ్య సమన్వయం, బంధం బలోపేతం చేసేందుకు మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేడు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం రూ. 6 నుండి 8 వేల వరకు ఖర్చు చేస్తోందని వివరించారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఐఏఎస్ స్థాయికి ఎదిగానని గుర్తుచేసిన నూరుల్ ఖమర్, విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. విద్య వల్ల గుర్తింపు, మంచి భవిష్యత్ లభిస్తుందని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే సాధ్యం కానిది ఏదీ లేదని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువులో ప్రోత్సహించాలని, బాల్య వివాహాలు చేయకూడదని, ముఖ్యంగా ఆడపిల్లల్ని ఉన్నత విద్యకు దూరం చేయకుండా సహాయపడాలని సూచించారు. తరువాత జేసీ పాఠశాలలో నీటి వసతులు, టాయిలెట్లు, వంటగది వంటి వసతులను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి, ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపిడిఒ, హెడ్‌మాస్టర్, విద్యా కమిటీ చైర్మన్ రాజేష్, మండల నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో బస్సులపై ముమ్మర తనిఖీలు - రోడ్డు ప్రమాదాల నివారణకు "స్టాప్ - వాష్ అండ్ గో" ప్రత్యేక కార్యక్రమం




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రాత్రి పూట ప్రయాణించే ప్రైవేట్, ఆర్టీసీ బస్సుల్లో భద్రతా చర్యలను ఖచ్చితంగా అమలుచేయాలని పోలీసులు ముమ్మర తనిఖీలు ప్రారంభించారు. శుక్రవారం అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు%-%బళ్లారి చౌరస్తా వద్ద కోడుమూరు సీఐ తబ్రేజ్ నేతృత్వంలో భారీ వాహనాలపై "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా లారీలు, ప్రైవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజ్ బొలేరోలను ఆపి డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడుక్కునే అవకాశం కల్పించారు. రాత్రి డ్రైవింగ్ సమయంలో అలసట తగ్గించి ప్రమాదాలు నివారించడమే ఈ చర్యల ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు.



ప్రజా రిపబ్లిక్



# తల్లిదండ్రులు, గురువులు మెచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలి

**ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగాలి -పిల్లల్లో పోటీతత్వం, నైపుణ్యాలు పెంపొందేలా చర్యలు**

**పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రత్యేక బోధనా ప్రణాళిక -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):**విద్యార్థి దశ నుంచే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ పెంపొందించుకుంటే తల్లిదండ్రులు, గురువులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగగలరని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం చాగలమర్రి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో మెగా పేరెంట్స్%-%టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తోందన్నారు. ఈ సమావేశాల ద్వారా విద్యార్థుల విద్యా ప్రతిభ, క్రీడా నైపుణ్యాలు, ఉపాధ్యాయుల బోధనపై పిల్లలకు అర్థం అవుతున్న స్థాయిలను తల్లిదండ్రులకు విపులంగా వివరిస్తున్నామన్నారు. అదేవిధంగా హెూలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ను తల్లిదండ్రులకు అందించి, విద్యార్థుల పురోగతిని సమగ్రంగా అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. పదవ తరగతి ఉన్నత విద్యకు పునాది కాబట్టి రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని 100 రోజుల ప్రత్యేక బోధనా ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. చదువులో కొంత వెనుకబడిన విద్యార్థులను రైజింగ్ స్టార్స్ గా గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. అదనంగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, క్రీడలు మరియు ఇతర నైపుణ్య కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఏ విషయంలోనైనా ముందుండాలనే తపన విద్యార్థుల్లో ఉండాలన్నారు. పోటీతత్వంతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.డొక్కా సీతమ్మ పథకం ద్వారా విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, అవసరమైతే తల్లిదండ్రుల సూచనల మేరకు మెనూలో మార్పులు కూడా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించేలా తల్లిదండ్రులు, గురువులు క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మాసం మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛఆంధ్ర %-% స్వర్ణఆంధ్ర కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన పెంపొందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను సూచించారు.

**బాల్య వివాహాలపై కఠిన చర్యలు.**

పదవ తరగతి పరీక్షల్లో విఫలమైనా లేదా చదువు కొనసాగించడంలో ఇబ్బందులు వచ్చినా విద్యార్థినిలను బాల్య వివాహాల వైపు నెట్టకుండా, ఉన్నత విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాల లోపు బాల్య వివాహాలు జరిగితే, అబ్బాయి%-%అమ్మాయి ఇద్దరి తల్లిదండ్రులపైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాలసదనంను సందర్శించిన జిల్లా కలెక్టర్







**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):**
ఆళ్లగడ్డ పట్టణంలోని బాల సదనంను ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ ఉన్న చంటి పిల్లలతో ప్రేమగా, ఆత్మీయతతో ముచ్చటించి వారి శుభాకాంక్షలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడి పిల్లల సంక్షేమంపై వివరాలు తెలుసుకుని అందిస్తున్న సదుపాయాలు నివాసం, విద్య, పోషక ఆహారంపై అధికారులు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులు వారు పొందుతున్న సంరక్షణ, శుభ్రత పరిస్థితులను పరిశీలిస్తూ మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాల సదనంలోని చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి వారి అవసరాలు, చిన్న కోరికలను తెలియజేసుకోవడంతో పాటు పిల్లలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలను కలెక్టర్ తిలకించారు. బాధ్యతతో చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అమృత్ పథకం క్రింద ఆర్ఫన్ చిల్డ్రన్ హెూమ్ చంటి పిల్లలకు ఎన్టీఆర్ వైద్య సేవ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ను కలిసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, దంపతులు.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్):**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను న్యూ ఢిల్లీలో శుక్రవారం రాష్ట్రపతి భవనంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిచారు. దేశ సేవలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాధ సిధాగా, వ్యక్తిత్వం, వినయంతో కూడిన ఆమె ఆప్యాయత పలకరింపు మాకు ఎంతో ప్రేరణ ఇచ్చాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు అన్నారు.



## బాల్య వివాహాలను ఆపడంలో తల్లిదండ్రులదే కీలకపాత్ర.

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్):**బాల్య వివాహ ముక్తుభారత్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు గ్రామంలో గల కేజీబీవీలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడంలో తల్లిదండ్రుల పాత్ర కూడా చాలా ముఖ్యమైనదని బాల్యవివాలపై అవగాహన తెచ్చుకోవాలని క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ మరియు ఆళ్లగడ్డ పిహెచ్సి డాక్టరు హెల్త్ సూపర్వైజర్ మరియు సర్పంచ్ మరియు ఏఎన్ఎం మహిళా కార్యదర్శులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేషన్ తప్పక చేయించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాస్థాయి ఆధార్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ.... ఆధార్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా తమ ఆధార్ అప్డేషన్ చేయించుకోవాలన్నారు. ఆధార్ అప్డేషన్ కార్యక్రమాలు ఆధార్ నమోదు కెంద్రాలలొ నిర్వహించడం జరుగుతుంది. 5 నుంచి15 సంవత్సరాలు దాటిన పిల్లలు తమ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగ చేయించుకోవాలన్నారు.




ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడం, విద్యాసంస్థల్లో ప్రవేశం, బ్యాంకుల్లో ఖాతాలు తదితర అవసరాలకు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం బిడ్డపుట్టిన వెంటనే శిశుకు కూడా ఆధార్ కార్డు ఇచ్చేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

**శిశు ఆధార్ నమోదు, అప్డేట్ తప్పనిసరి.**

బిడ్డ పుట్టిన వెంటనే ప్రతి శిశువుకు ఆధార్ నమోదు చేయించడంతో పాటు.. ఐదేళ్లు పూర్తయిన వెంటనే.. బయోమెట్రిక్ నమోదు చేయించాలని.. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు "శిశు ఆఫ్" ద్వారా తల్లిదండ్రుల ఆధార్ వివరాల ఆధారంగా తప్పనిసరిగా ఆధార్ నెంబర్ నమోదు చేయాలని.. 5 సంవత్సరాల 4 నెలలు పూర్తి అయిన తర్వాత పిల్లల ఫింగర్ ప్రింట్ తో బయోమెట్రిక్ సీడింగ్ చేయించాలన్నారు. ఈ ప్రక్రియను వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో చేపట్టాలన్నారు.

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం



**ప్రజల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు**




**నంద్యాల క్రైం, డిసెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రైవేట్ వాహనాలు,ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృషిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు, సరైన భద్రతా చర్యలు,జాగ్రత్తలు పాటించాలని బస్సులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు నంద్యాల పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు నంద్యాల జిల్లా రాత్రిపూట తిరిగే వాహనాలను ఆపి "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కడప నుండి నంద్యాల హైవే,కర్నూలు నుండి విజయవాడ వెళ్ళే వాహనాలు, నంద్యాల నుండి కర్నూలు ఎన్‌హెచ్ 44 హైవే,కర్నూలు నుండి బెంగుళూరు వైపు వెళ్ళే వాహనాలు, జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో ఈ "స్టాప్ - వాష్ అండ్ గో"కార్యాక్రమం నిర్వహించడం జరిగింది.అంతేకాక వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు తెలియజేశారు.

## బొట్టు బిల్లలతో అంబేద్కర్ చిత్రపటాన్ని వేసిన బ్యాంకు ఉద్యోగి మాణిక్యరావు.





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల ఎన్జీవోస్ కాలనీలో ఉంటున్న బ్యాంక్ ఉద్యోగి మాణిక్యరావ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బొట్టు బిల్లలతో అంబేద్కర్ చిత్రం చిత్రీకరించారు.అంబేద్కర్ చిత్రం వేయడానికి రెండు గంటల సమయం పట్టిందన్న మాణిక్యరావు.అంబేద్కర్ మీద అభిమానంతో ఈ చిత్రం వేశానని తెలిపిన మాణిక్యరావు.బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో మంచి పనులు చేశాడన్న మాణిక్యరావు.

## గడివేములలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే







**గడివేముల ప్రతినిధి, డిసెంబర్ 5, ( రిపబ్లిక్ న్యూస్)**
గురువారంరోజుగడివేముల,మండల కేంద్రం లోని ఏపీ మోడల్ పాఠశాల మరియు కస్తూర్బా పాఠశాల లో నిర్వహించిన "మెగా పేరెంట్స్-టీచర్స్" మీటింగ్ లో పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొని విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డ్ రిపోర్టులను పరిశీలించారు,చిన్నారులతో మాట్లాడి,భవిష్యత్తు లక్ష్యాలను నిర్ణయించుకోవాలని,కలలు కనాలని,శ్రద్ధగా చదవాలని సూచించారు,అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన%శీ% చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్య వివాలకు దూరంగా ఉండి కనీసం డిగ్రీ వరకు చదవాలని ఫోన్ వినియోగం తగ్గించాలని మొదటి 25 సంవత్సరాలు కృషి చేస్తే జీవితాంతం స్థిరత వస్తుందని తెలిపారు మహిళా సాధికారత ఉద్యోగం ఆర్థిక స్వలంబన అవసరమని చెప్పారు
లైంగిక వేధింపులపై భయపడకుండా పెద్దలకు తెలియాలని జీవన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని విద్యతోపాటు వికాసం కావాలని సూచించారు కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు,అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## కేరూర్ గ్రామం నుంచి బి ఆర్ఎస్పార్టీ అభ్యర్థిగా ప్రభాకర్ విజయం కాయంగా ప్రజల వినికిడి

**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 5( రిపబ్లిక్ న్యూస్)**
సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా ఆదివారం నుంచి రెండో విడత ప్రక్రియ ప్రారంభం అయింది. ముందుగానే క్లస్టర్ వారిగా నోటిఫికేషన్ విడుదల చేసిన ఓటర్ జాబితా.. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మూడు రోజులపాటు కొనసాగునుంది. ఆందోల్ నియోజకవర్గంలోని కేరుర్ గ్రామం నుండి బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రభాకర్ నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు స్థానాలకు సంబంధించి వార్డ్ బరి లో నిలిచే అభ్యర్థులు సైతం వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ పత్రాలు సమర్పించిన వారితో పాటు పలువురు నాయకులు,గ్రామస్తులు ఉన్నారు. విజయం దిశగా దూసుకుపోతున్న బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్



## రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో ఎల్ ఎల్ సి 2025





**రాయికల్ పట్టణం డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం విశ్వశాంతి పాఠశాలలో ఎల్.ఎల్.సి 2025 ఆక్టివిటీ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థినీవిద్యార్థులందరూ మ్యాథ్స్ ఇంగ్లీష్,హిందీ మరియు ఏవ్స్ సబ్జెక్టుల పరంగా వివిధ రకాల స్టడీ పరమైన ఎగ్జిబిట్స్ కొన్ని ఆకర్షణీయమైన వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించడం జరిగింది.ఇట్టి ఎల్.ఎల్.సి -2025 లో అనేక మంది పేరెంట్స్ పాల్గొన్నారుప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మరియు పేరెంట్స్ పిల్లల ద్వారా ఆయా ఎగ్జిబిట్స్ యొక్క వర్కింగ్ ప్రొసీజర్ అవి పనిచేయు విధానాన్నిఅడిగి తెలుసుకొని ఆకర్షితులై విద్యార్థుల క్రియేటివిటి టాలెంట్ ను ఎంతో ప్రశంసించారు.పాఠశాల ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ఇలాంటి ఎల్.ఎల్.సి ఆక్టివిటీస్ ద్వారా పిల్లలు తమ సృజనాత్మకత శక్తిని పెంపొందించుకునే అవకాశం ఉంటుంది గనుక పిల్లలు వీటిపై దృష్టి సారించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, అప్సర్, వెంకటేష్, షారు ,మంజుల,సంజన,రజిత, శ్రీజ ,స్రవంతి, సౌజన్య, నిహారిక, కవిత, అనూష ,సాయి హర్ష తదితరులు పాల్గొన్నారు.

## కన్నాపూర్ సర్పంచ్ గా పుట్టపర్తి సతీష్ ఏకగ్రీవం

### ఌసర్పంచ్ పుట్టపర్తి సతీష్ ని కలిసిన తెలంగాణ పత్రిక ప్రతినిధి పురాణం సురేష్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా కన్నపూర్ గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవంగా కావడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారుఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పుట్టపర్తి సతీష్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కన్నాపూర్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క ఇంటికి అందే విధంగా కృషి చేస్తానని, ఎవరికి ఏ ఆపద ఉన్న ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు అందుబాటులో ఉంటానని తెలిపారుఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సతీష్ కు, ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులకు,తెలంగాణ పత్రిక ప్రతినిధి పురాణం సురేష్, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్,జోగినిపల్లి వినోద్,నర్ర పృథ్వి,సాయి పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కన్నాపూర్ యువ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వడ్డెర కాలనీ అంగన్వాడి కేంద్రంలో బోదాసు నక్షత్రకు అన్నప్రసన



**రాయికల్ పట్టణం డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామము అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత ఆధ్వర్యంలో బోదాసు నక్షత్ర కు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సుజాత మాట్లాడుతూ అన్ని రకాల చిరుధాన్యాలతో జావా మెత్తగా వండి పిల్లలకు తినిపించాలని, అట్లాగే బాలామృతమును తినిపించాలని పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, కారోబార్ ముల్క జలంధర్, ఆయమ్మ లక్ష్మి , పిల్లల తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులనే అఖండ మెజారిటీతో గెలిపించలని రాయికల్ మండలం ప్రజలను కోరినా బి జె పి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు

**రాయికల్ పట్టణం**
**డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి సాధ్యమని భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గ్రామాల అభివృద్ధి కొరకు అనేక నిధులను కేటాయిస్తున్నారని నిజామాబాదు పార్లమెంట్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితో అనేక గ్రామాలలో అభివృద్ధి నిధులు కేటాయించారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట వేసి అందిస్తున్నారని మేకిన్ ఇండియా స్ఫూర్తితో యువకులను శక్తివంతులుగా తయారుచేసి వారికి ఎన్నో ప్రోత్సాహకాలను అందింస్తున్నారు అని జగిత్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు



యాదగిరి బాబు అన్నారు జగిత్యాల జిల్లా రాయికల్ లో బాబు మాట్లాడుతూఅనేక సంక్షేమ పథకాలను అందించి ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు దేశంలో అన్ని రాష్ట్రాల రోడ్లను విస్తరించి, దేశంలోని అన్ని రంగాలకు అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్రాలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని, రానున్న రోజులలో మోడీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కొరకు అధిక నిధులను కేటాయిస్తారని కావున రాయికల్ మండల గ్రామాల ఓటర్లు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల్లో నూతన వెలుగుకు శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలోబీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, మండల పట్టణ అద్యక్షులు ఆకుల మహేష్, కురుమ మల్లారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ రాజనాల మధు,ప్రధాన కార్యదర్శిలు ఏనుగు రవీందర్ రెడ్డి, కునరపు భూమేష్, సంజీవ్,ఉపాధ్యక్షులు సంకోజి మహేష్, కదార్ల శ్రీనివాస్, అల్లే నరసయ్య, కార్యదర్శులు నల్లాల శేఖర్, సంకటాల సత్తన్న, సబితరెడ్డి,నాయకులు మచ్చ నారాయణ, సామల్ల సతీష్, బోడు

## విరపూర్ సర్పంచ్ డిండిగాలా గంగు రామస్వామి గౌడ్ కు ఘన సన్మానం

**రాయికల్ పట్టణం డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో డిండిగాల గంగు రామస్వామిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనందున మండల గౌడ నాయకులు వీరాపూర్ గ్రామం స్వగృహంలో శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు
ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతు గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా నిలుపుటకు కృషి చేయాలని సంఘ నాయకులు కోరారు అనంతరం నూతన సర్పంచ్ మాట్లాడుతూ గతంలో రెండు సార్లు సర్పంచ్ గా గెలుపొంది అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రస్తుతం కూడా గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయిగౌడ్, ఉపాధ్యక్షులు కొత్తకొండ లింగము గౌడ్, ప్రధాన కార్యదర్శి బొంగోని భూమా గౌడ్, గౌడ నాయకులు కైరి ముత్తయ్య గౌడ్, బత్తిని రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయవాది, భారత మాత సేవలో తరిస్తున్న డాక్టర్ బీమనాతిని శంకర్ కు జన్మదిన అభినందనలు

**రాయికల్ పట్టణం డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**
సామాజిక వేత్తగా, సేవాభావం కలిగిన జాతీయవాద వైద్యునిగా ప్రజల్లో అపారమైన గౌరవం పొందిన డాక్టర్ బీమనాతిని శంకర్, ఎం.డి., పిజీషియన్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ %-% కరీంనగర్ విభాగ్ సంఘచాలక్ జన్మదినం సందర్భంగా కు కుటుంబ సభ్యులు, సంఘ పెద్దలు, పలువురు ప్రముఖ వైద్యులు శుభాకాంక్షలు తెలిపారుఈ నేపథ్యంలో వైద్యో నారాయణో హరిః అన్న మహోన్నత సిద్ధాంతాన్ని అవలంబిస్తూ, ఆపదలో ఉన్న వారికి, దారిద్ర్య రేఖ కింద నివసించే వర్గాలకు, గ్రామీణ ప్రజలకు నిరంతరం వైద్యసేవలు అందిస్తూ, తన వైద్య సేవలను పుణ్యకార్యంగా భావించే మహోన్నతుడైన డాక్టర్ బీమనాతిని శంకర్ నిజమైన సేవాధర్మానికి నిదర్శనమని, జాతీయత %-% సేవ %-% వైద్యం అనే మూడు విలువలకు ప్రతిరూపం సంఘ్ సిద్ధాంతాలైన దేశభక్తి, శీలం, సేవ పట్ల కట్టుబడి, సమాజ పరిరక్షణ, అభివృద్ధి లో వైద్య సేవల ద్వారా విశిష్ట పాత్ర పోషిస్తున్న ఆయన సేవలు అందరికీ ఆదర్శప్రాయమైనవని, సమాజానికి మార్గదర్శకుడు ప్రజల ఆరోగ్యం, సమాజ అభ్యున్నతి, యువతలో జాతీయ భావన పెంపుకు ఎల్లప్పుడూ కృషి చేస్తూ, తన సమయాన్ని, జ్ఞానాన్ని, సేవలను నిరంతరం సంఘానికి, సమాజానికి అంకితం చేస్తున్నారని, ఇలాంటి మహనీయునికి ఆయన జన్మదినం సందర్భంగా ఆరోగ్యంగా, ఆనందంగా, దీర్ఘాయుష్షుతో భారతమాత సేవలో మరెన్నో దశాబ్దాలు కొనసాగాలని సంఘ బాధ్యులు, కుటుంబ సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశిస్తున్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుక సంబరం

**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 5( రిపబ్లిక్ న్యూస్)**
మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం దేవస్థానం నుండి వచ్చిన వేద పండితులు , సంగారెడ్డి లోని వైకుంఠపురం ఆశ్రమం నుండి వచ్చిన వేద పఠన విద్యార్థులు వచ్చి ఆశీర్వచనాలు మంత్రికి అందించారు .
శుక్రవారం ఉదయం నుండి మంత్రి దామోదర్ రాజనర్సింహా అభిమానులు నివాసానికి తండోప తండాలుగా తరలివచ్చి వారి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిగా అభిమానులు తరలివచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహా ఓపికగా అభిమానులను కలిశారు.వారితో కలసి సంబరాలు జరుపుకున్నారు , కేకు లను కట్ చేసారు.తన నివాసానికి వచ్చిన వారితో కలసి తన సంతోషాన్ని పంచుకున్నారు.అనంతరం జోగిపేట పట్టణం లో పర్యటించారు. తన పుట్టిన సందర్భంగా జోగిపేటలో ఉన్న కస్తూరిభా బాలికల విద్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కేజీబీవీ, నర్సింగ్ విద్యార్థినీలతో కలసి కేకు కట్ చేశారు.విధ్యార్థినిలతో



కలసి భోజనం చేశారు.మంత్రి దామోదర్ రాజనర్సింహా స్వయంగా విద్యార్థినులకు భోజనం వడ్డించారు.బాలాజీ హాస్పిటల్ వారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను , బ్లడ్ డొనేషన్ క్యాంపు లను ప్రారంభించారు.పర్యటనలో భాగంగా కార్యకర్తలు , అభిమానులు జోగిపేట లోని శ్రీరామ గార్డెన్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహా జన్మదిన వేడుకల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా బాలాజీ హాస్పిటల్ వారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను , బ్లడ్ డొనేషన్ క్యాంపు లను ప్రారంభించారు.అనంతరం దివ్యా%శీ%గులకు ట్రై సైకిల్స్ ను పంపిణి చేసారు.తరలివచ్చిన వేలాది మంది అభిమానులు మంత్రి దామోదర్ రాజనర్సింహాని గజమాలతో సత్కరించారు. భారీ బర్త్డే కేక్ ను తరలివచ్చిన అభిమానుల సమక్షం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా కట్ చేశారు.మంత్రి గారికి తరలివచ్చిన అభిమానులు ఒక్కొక్కరి కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ఎమ్మెల్యేసంజీవ రెడ్డి ,రాష్ట్ర చైర్మన్ గిరిధర్ రెడ్డి , మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మెదక్,సంగారెడ్డి జిల్లాల గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు సుహాసిని రెడ్డి , అంజయ్య , మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డి, కొప్పుల లక్ష్మి శేషా రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , నియోజక వర్గ ముఖ్య నాయకులు , అభిమానులు పాల్గోన్నారు.

## గ్రామపంచాయతీ పల్లెపోరులో భాగంగా ఎన్నికల ప్రచారం

## పల్లెల్లో జోరుగా గ్రామపంచాయతీ సమర పోరు





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి**
**డిసెంబర్ 5( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామపంచాయతీ పల్లెపోరులో భాగంగా ఎన్నికల ప్రచారం హోరాహోరీగా జరుగుతుంది. మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సయ్యద్ అభేద బేగం, సంగమేశ్వర్ గౌడ్ లు బరిలో నిలిచారు. మొదటి విడత ఈనెల 11వ తేదీ ఎన్నికలు పోలింగ్ ఉండడంతో ఎన్నికల ప్రచారం ఇంటింటా జోరుగా కొనసాగుతుంది. బరిలో నిలిచిన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు మాట్లాడుతూ.. మాకు మంత్రి గ్రామస్తుల మద్దతు ఉందని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపు నాదంటే నాదే అనే ధీమాను సైతం వ్యక్తం చేశారు. సర్పంచ్ గా గెలుపొందితే ఈ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతామని అన్నారు. గ్రామంలో మరింకెన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు.రీగా జరుగుతుంది. మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సయ్యద్ అభేద బేగం, సంగమేశ్వర్ గౌడ్ లు బరిలో నిలిచారు. మొదటి విడత ఈనెల 11వ తేదీ ఎన్నికలు పోలింగ్ ఉండడంతో ఎన్నికల ప్రచారం ఇంటింటా జోరుగా కొనసాగుతుంది. బరిలో నిలిచిన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు మాట్లాడుతూ.. మాకు మంత్రి గ్రామస్తుల మద్దతు ఉందని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపు నాదంటే నాదే అనే ధీమాను సైతం వ్యక్తం చేశారు. సర్పంచ్ గా గెలుపొందితే ఈ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతామని అన్నారు. గ్రామంలో మరింకెన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు.

## తండ్రి కుమార్తెల పుట్టినరోజు.. శుభాకాంక్షలు

**- ఆసుపత్రిలో రోగులకు పండ్లు చీరలు పంపిణీ**

**జోగిపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల**





**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 5( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తన కూతురు త్రిష మణికంఠ ల ఇద్దరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల వారి జన్మదినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు చీరలు, పండ్లను పంపిణీ చేశారు.తండ్రి కూతుళ్ళ పుట్టినరోజు వేడుక సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దేవి రెండు సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో భాగంగా ప్రభుత్వం అభివృద్ధి కోసం దిశగా ఎన్నో పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు.

## ఆందోల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ కి జన్మదిన శుభాకాంక్షలు



**ఆందోల్ పతినిధి డిసెంబర్ 5( రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ డిసెంబర్ 6 ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మన్నే పరిపూర్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఆధ్వర్యంలో ఇచ్చినటువంటి అనేక సంక్షేమ పథకాలు రైతు బీమా రైతు బంధు కెసిఆర్ కిట్టు ఇంటింటికి మంచినీటి సౌకర్యాలు కుల వృత్తుల వారి గా పథకాలు అమలు చేయడంలో దళిత బంధు లాంటి పథకాలను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు

## రాయికల్లో పందుల బెడద వాళ్ళ పంట నష్టం నివారణ చర్యలు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ కు వినతి...

**-శివాజీ రెడ్డి గోనే కాపు సంఘ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్ రెడ్డి**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో పందుల బెడద వలన జరుగుతున్న పంటల నష్ట నివారణ చర్యలు చేపట్టాలని శివాజీ గోనేకాపురెడ్డి రైతు సంఘం నాయకులు రాయికల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో మేనేజర్ వెంకటి వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా గోనే కాపు రెడ్డి సంఘం రాయికల్ పట్టణ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూరాయికల్ పట్టణ శివారు ప్రాంతంలో గల రైతుల వ్యవసాయ పంట పొలాల్లోకి పందులు చొరబడి నాటిన పంటల విత్తనాలను మరియు పంట మొక్కలకు తీవ్ర నష్టం చేస్తున్నయని దీనిని నివారించుటకు గాను స్థానిక పందుల పెంపకం దారుల పైన తగు చర్యలు తీసుకుంటూ, రైతుల యొక్క పంటలను కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మోటాకాడి లింగారెడ్డి, కుర్మ మహిపాల్ రెడ్డి, మోటకాడి నరేందర్ రెడ్డి ,బోడ్గం ముత్యం రాజు ,దమ్మ గంగారెడ్డి, కొయ్యడి జయపాల్ రెడ్డి, లక్కడి శ్రీనివాసరెడ్డి, పడగెల కిషోర్ రెడ్డి ,పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నన్ను ఆదరించండి ఆశీర్వదించండి

**నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా..**

**యువతకు నిరుద్యోగులకు ఉపాధి కోసం కృషి..**

**మంత్రి, అధికారులతో బడ్జెట్ తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా**

**ముస్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి పడిగే జ్యోతి**





**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 5( రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికలలో ముఖ్యఆందోల్మైన ఎన్నికలంటే గ్రామపంచాయతీ ఎన్నికలే రాష్ట్రానికి గుండెకాయ లాంటివని చెప్పుకోవచ్చు. రాష్ట్రానికి సీఎం ఎలాగో.. పల్లె పల్లె గ్రామాలకు సర్పంచులు సీఎంలే.. వారు చెప్పిందే వేదం అని చెప్పుకోక తప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక.. సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం దాటిన ఎన్నికలు జరగడంలో ఆలస్యం జరుగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఉన్నత న్యాయస్థానాలు తీర్పునివ్వడంతో గ్రామపంచాయతీ సమర పోరు ప్రారంభమై ఎన్నికల దశకు చేరుకుంది. స్థానిక ఎన్నికల్లో విద్యావంతులకు యువతకు అవకాశం ఇవ్వాలనే వాదనలు గట్టిగా వినిపించాయి. ఇదే కోవాలో మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామంలో విద్యావంతురాలైన పడిగే జ్యోతి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీగా దప్పు బాలమ్మ ఉన్నారు. ముస్లాపూర్ గ్రామంలో గులాబీ దళం గుబాలిస్తుంది. ఈ గ్రామంలో గులాబీ దళం నుండి బరిలోకి దిగిన విద్యావంతురాలు పడిగె జ్యోతి శుక్రవారం ఇంటింటా తన ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగా ఉన్నారని.. ప్రజలందరూ నన్ను ఆదరించి ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపిస్తే నిరుద్యోగ సమస్యతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి, జిల్లా సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి గ్రామ అభివృద్ధికి రావాల్సిన నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ వంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆమెతోపాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## రాయికల్ త్రికుటాలయం సందర్శించిన జోగిన్ పెళ్లివిద్యార్థులు

**చారిత్రక కట్టడాల ప్రాధాన్యత తెలుసుకోవాలి....**

**.... తెలుగు పండితులు కామని లక్షమయ్య వెల్లడి**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**
భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులు చారిత్రక కట్టడాల ప్రాధాన్యత తెలుసుకోవాలని తెలుగు పండితులు కామని లక్ష్మయ్య అన్నారు విద్యార్థుల క్షేత్ర పర్యటన లో భాగంగా రాయికల్ పట్టణంలోని త్రికూటాలయాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జోగిన్ పెల్లి విద్యార్థులతో కలిసి ఆయన సందర్శించారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు ఏడు శతాబ్దాల క్రితం కాకతీయుల కళా వైభవాన్ని చాటే నాటి చారిత్రక కట్టడం గుడికోట అని ఇక్కడి పంచముఖ శివలింగం దేశంలో రెండవదని తెలిపారు లకుమాదేవి తన మామగారి తో చేసిన పంతం వల్ల త్రికూటాలయ నిర్మాణం జరిగిందని వివరించారుఅనంతరం మున్సిపల్ కార్యాలయం సందర్శించి మున్సిపాలిటీ గురించి తెలుసుకున్నారు రాయికల్ ఉన్నత పాఠశాలను చూశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి రాం నరేష్ చెరుకు మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు

## కొత్త పేట్ కొక్కుల సత్యనారాయణ కు బ్రేన్ సర్జరీ మందుల కొరకు ఆర్థిక సాయం చేయండి




**రాయికల్ పట్టణం డిసెంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కొక్కుల పురుషోత్తం కౌసల్య గారి పుత్రుడు కొక్కులా సత్యనారాయణ ప్రస్తుతం జగిత్యాలలో అద్దెకు ఉంటున్నారుకొక్కుల సత్యనారాయణ కు రీసెంట్గా బ్రెయిన్ సర్జరీ అయిందిఇతనికి ఒక బాబు మరియు 1 సంవత్సరం పాప ఉన్నారుఆర్థికంగా ఇతనికి ఏ సపోర్ట్ లేదువైద్య ఖర్చుల నిమిత్తం ఇప్పటికే చాలా డబ్బు ఖర్చయింది మెడిసిన్ కు నెలకు 30,000 రూపాయల దాకా ఖర్చు అవుతుంది ఇలా సంవత్సరం పాటు ట్రీట్మెంట్ తీసుకోవలసి ఉంటుందని వైద్యులు చెప్పారుదయతలచి మీరు కాస్త పెద్దమనసుచేసుకుని మీకు తోచిన సాయం చేసి ఇతని కుటుంబానికి చేయూతను ఇచ్చి ఆదుకోగలరు
**ఫోన్ పే అండ్ గూగుల్ పే నెంబర్9652906343 కొక్కుల సత్యనారాయణ**

# పాములపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య













**పాములపాడు డిసెంబర్-5 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడులోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ యం- శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త. జయసూర్య మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేటు విద్యాసంస్థలకు అనుగుణంగా అభివృద్ధి చెందాయన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు ఇక్కడ విద్యాబోధన చేస్తారన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు వేయాలన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశిస్తున్నాను అన్నారు.మీరు బాగా చదువుకోవడం వల్ల మన స్కూల్ కి, మన ఊరికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అంతేకాకుండా మన భారత దేశానికి బాలికల క్రీకెట్ జట్టు విజయాన్ని సొంతం చేసుకున్నారు. కాబట్టి వీరికోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పథకమని అన్నారు. ప్రతి ఒక్క తల్లితండ్రులు విద్యార్థులను స్కూల్ కి పంపించాలనీ, బాగా చదువుకోనీ ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది అన్ని పరీక్షలు ఒకే పుస్తకంలో రాసేలా మూల్యాంకన పుస్తకాలను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.
పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయా అంటూ ఎమ్మెల్యే తల్లిదండ్రులను అడగడం జరిగింది. తల్లిదండ్రులుగా మీరు ప్రతి సారి మీటింగ్ లకు వచ్చారా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు చదువు బాగా చెప్తున్నారా ?, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల లోనే తమ పిల్లలను చేర్పించి, మన బడిని కాపాడాలని కోరారు. అనంతరం విద్యార్థులందరికీ మధ్యాహ్నం భోజననంను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ- యన్.చంద్రశేఖర్, ఎస్ఐ- కె.సురేష్ బాబు, ఎంఈఓ- బాలాజీ నాయక్, పాములపాడు సొసైటీ ఛైర్మన్ సి.గోవిందు, మద్దూరు సొసైటీ ఛైర్మన్, వాడాల జనార్ధన్ రెడ్డి, డివిఎంసి మెంబర్ లింగాల.నాగరాజు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు చెల్లె.హరినాథరెడ్డి, బండ్లమూరీ. వెంకటేశ్వరావు, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ, టిడిపి నాయకులు బోనపల్లె.వినయ్, జిల్లా పరిషత్ హైస్కూల్ డ్రిల్లు మాస్టర్ పిడి- రాజశేఖర్, ఉపాధ్యాయులు ద్రాక్షాయిని బాయి , దామరేకుల.రవి, విజయలక్ష్మి, రాంప్రసాద్, సాయిరాం, నాయుడు, తదితర ఉపాధ్యాయులు, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్ , రామ్మూర్తి, హెల్త్ సిబ్బంది సి హెచ్ ఓ- జి.అన్నమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ జి.మల్లికార్జున, బి.మాధవి, ఆశ వర్కర్లు దేవమణి, వెంగమ్మ,మరియు మండల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చామనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వేల్పుల రేవతి ప్రచారంలో ముందంజ

**గడపగడప తిరుగుతూ ఓట్ల అభ్యర్థిస్తున్న వేల్పుల రేవతి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) డిసెంబర్ 5** ధర్మారం మండల కేంద్రంలో చామనపల్లి గ్రామంలో రెండవ దశ పంచాయతీ ఎన్నికల్లో ఇటీవల భారీ ర్యాలీతో గ్రామస్తులు అందరితో కలిసి నామినేషన్ వేసిన సర్పంచ్ అభ్యర్థి వేల్పుల రేవతి నాగరాజు ఇంటింటా ప్రచారం చేస్తూ తనకు ఒక అవకాశం కల్పించాలని గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఇదివరకే గతంలో మేము ఐదు సంవత్సరాల పాటు ఎంపీటీసీగా సేవలు అందించామని గతంలో మేము చేసిన సేవలను గుర్తించాలని జనరల్ మహిళ కావడంతో గతంలో ఎంపీటీసీ చేసిన అనుభవంతో ఇప్పుడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు గడపగడప తిరుగుతూ ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు అన్ని కుల సంఘాలతో సమావేశమై ఓట్లను అభ్యర్థిస్తున్నారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా నా కుటుంబ సభ్యులు వారితో పాటు నేను గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తక్షణమే స్పందించే గుణం తనదని భారీ మెజార్టీతో నన్ను ఆశీర్వదించి గెలిపించగలరని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# క్రిష్ణగిరి తహసిల్దార్,ఆర్ఐ,వీఆర్ఓపై విచారణ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమల్ గారికి వినతిపత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టీ.ఎం. రమేష్ మాదిగ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 5)**
క్రిష్ణగిరి మండలం మాదాపురం గ్రామానికి చెందిన దళిత డి%-%పట్టాదారుల భూములను రెవెన్యూ అధికారులు అక్రమంగా రాజకీయ ప్రభావం ఉన్న వ్యక్తులకు వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసి, అసైన్మెంట్ భూములను మోసపూరితంగా హస్తాంతరం చేసినట్లు ఆరోపిస్తూ, సంబంధిత రెవెన్యూ అధికారులపై విచారణ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టీ.ఎం. రమేష్ మాదిగ కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమల్ ని మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు.



**అసైన్మెంట్ భూములను రాజకీయ ఒత్తిళ్లతో అక్రమంగా నమోదు చేశారన్న ఆరోపణ**
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్రిష్ణగిరి మండలం మాదాపురం గ్రామంలోని సర్వే నెంబర్లు 759/ఏ 1, 700/1లోని 43.23 ఎకరాల అసైన్మెంట్ భూములను ప్రభుత్వం మాదాపురం, అమకతాడు పంచాయతీలకు చెందిన 15 మంది మాదిగ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని డి%-%పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు.అయితే, ఆ భూములను:క్రిష్ణగిరి తహసిల్దార్మండల ఆర్ఐఅమకతాడు వీఆర్ఓరాజకీయ నేతల ఒత్తిళ్లకు లోనై భూ అక్రమార్కులకు అడంగల్, వన్%-%బీలో అక్రమంగా నమోదు చేయించడం ద్వారా డి%-%పట్టాదారులను మోసం చేశారని ఆరోపించారు.
12 నెలల్లో 10 ఫిర్యాదులు %-% కానీ చర్యలు లేవు
డి%-%పట్టాదారులు మరియు ఎమ్మార్పీఎస్ఎస్ అసోసియేషన్ తరఫున 12 నెలల్లో 10 సార్లు కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదులు చేసినప్పటికీ, రెవెన్యూ అధికారులు "రివ్యూ, రిపోర్టులు" పేరుతో కాలయాపన చేస్తూ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు.

**ఆర్డీఓ నుంచి తప్పుడు నివేదికలు**
పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ భూములు దళితులే అమ్ముకున్నారని తప్పుడు సంకేతాలు ఇస్తూ, అసలు వాస్తవాలను విస్మరిస్తున్నారని రమేష్ మాదిగ ఆరోపించారు.
మాత్రం ముగ్గురు మాత్రమే సోలార్ కంపెనీతో ఉద్యోగాలు ఇస్తామని చెప్పడంతో అగ్రిమెంట్ చేసుకున్నారని, అది కూడా చట్టపరంగా నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ కావడం వలన రద్దు చేయాల్సి ఉన్నప్పటికీ, అధికారులే అక్రమ రిజిస్ట్రేషన్లను క్రిమినల్ ఉద్దేశంతో వాలిడేట్ చేసినట్లు తెలిపారు.
"సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు"
రాజకీయ నాయకుల ఫైళ్లకు రెవెన్యూ అధికారులు ఇంటికే వెళ్లి రిపోర్టులు తయారు చేసి తక్షణ పరిష్కారం చూపుతుండగా, నిజమైన డి%-%పట్టాదారులైన సామాన్య ప్రజలు పత్తికొండ ఆర్డీఓ, క్రిష్ణగిరి తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రమేష్ మాదిగ జాయింట్ కలెక్టర్‌కు సమర్పించిన ప్రధాన డిమాండ్లు:**
అసైన్మెంట్ భూములను అక్రమంగా నమోదు చేసిన తహసిల్దార్%-%ఆర్ఐ%-%వీఆర్ఓపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
వెబ్‌ల్యాండ్‌లో అక్రమంగా చేసిన అడంగల్%-%వన్‌బీ ఎంట్రీలను రద్దు చేయాలి
భూములను ఆక్రమించిన వారిని తొలగించాలి
డి%-%పట్టాదారుల భూములకు సర్వే చేసి హద్దులు ఫిక్స్ చేయాలి
బాధితులకు ప్రభుత్వం తరఫున పూర్తిగా న్యాయం చేయాలి
కార్యక్రమంలో పాల్గొన్నవారు
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గిడ్డయ్య మాదిగ, అసోసియేషన్ నాయకులు మరియు బాధిత డి%-%పట్టాదారులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్

## విద్యావ్యవస్థలో మార్పులు తెచ్చిన ఘనత వైఎస్ జగన్ దే.

## నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం ఎడ్యుకేషన్, డిసెంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్):**
ఇంజనీరింగ్, కోర్సులు చదువుతున్న విద్యార్థులకు 8 త్రైమాసికాల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్ని కూటమి ప్రభుత్వం చెల్లించకుండా వారిని మోసం చేస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.




తన క్యాంప్ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్య కి దూరం అవుతున్నారని మండి పడ్డారు.విద్యార్థులకు రూ.7800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పడ్డటంతో ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. గత వైసీపీ హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రతీ క్వార్టర్ ఫీజు ఏ నెలలో ఇస్తున్నారో స్పష్టంగా పత్రికల్లో ప్రకటనలిచ్చి మరీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసారని పేర్కొన్నారు. కూటమి పాలనలో కళాశాల ఖాతాల్లోకి మంజూరు చేస్తామన్నా అవి కూడా చెల్లించడం లేదన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి అయినా బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు సర్టిఫికేట్ లు ఇవ్వక ఉన్నత ఉద్యోగ అవకాశాలు వచ్చినా చిన్న చిన్న పనులు చేసుకునే పరిస్థితికి విద్యార్థులు వెళ్ళటం బాధాకరమన్నారు.మరో వైపు గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో లాగా ఫీజు రీయంబర్స్ మెంట్ వస్తుందన్న భరోసా తో తమ పిల్లలను ఉన్నత చదువులకు చేర్పించిన తల్లిదండ్రులు నేడు ఫీజులు చెల్లించాలని కళాశాలలు ఒత్తిడికి చేస్తుండటంతో ఏమి చేయాలో తెలియక తల్లిదండ్రులు సతమతమ వుతున్నారన్నారు.40 ఏళ్ల రాజకీయ అనుభవం,4 సార్లు సీఎం అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు కు విద్యార్థుల కష్టాలు కనపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా, శ్రీనివాసులు, కమల్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ప్రతి బిడ్డ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉండాలి

## -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి




**అనంతపురం వైద్యం, డిసెంబర్ 05,(రిపబ్లిక్ న్యూస్):**నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ భవనంలో శుక్రవారం చిన్నపిల్లల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చేటువంటి వ్యాధులు నివారణతో పాటు ఆ వ్యాధులు రాక మునుపే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, తల్లిపాలు సంరక్షణ పోషకాహారము ఆవశ్యకత వంటి ముఖ్యమైన చిన్నపిల్లల ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు గురించి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్నటువంటి సూపర్ వైజర్, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్య విషయంలో వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఏ శిశువు వైద్యపరమైన లోపాలతో పుట్టకూడదని, ఇందుకు సంబంధించి ప్రభుత్వం అందించేటువంటి ఏంసిపి కార్డును సంపూర్ణంగా ఉపయోగించుకోవాలన్నారు. అందులో పొందుపరిచినటువంటి విషయాలు అన్నింటిని గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు వివరించాలని తెలియజేశారు. అలాగే అందులో ఉన్న అంశాలను తప్పక పాటించేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.ఉదయ్ భాస్కర్, డా.శంకర్ నారాయణ, డా. భాస్కర్ నాయక్, డిఐఓ, డా.శశిభూషణ్ రెడ్డి, డా.విష్ణుమూర్తి, డా.రాధిక, సిబ్బంది పల్లవి, రాధా, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# చంద్రబాబు అసమర్థత వల్లే రైతుల ఆత్మహత్యలు

## సినిమా టికెట్లకిచ్చే మద్దతు ధర.

## . రైతు పండించిన పంటకు ఇవ్వలేరా

**నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలో అన్నదాతల దుస్థితికి నిదర్శనం**
**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**
**వెల్లుట్లలో రైతు నాగలింగం అంత్యక్రియల్లో అనంత, శైలజానాథ్**
**కుటుంబ సభ్యులకు ఓదార్పు.. అండగా ఉంటామని భరోసా**
**రైతు నాగలింగం ఆత్మహత్యను వక్రీకరిస్తారా : శైలజానాథ్**
**కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్**

**అనంతపురం (పుట్లూరు), డిసెంబర్ 05,(రిపబ్లిక్ న్యూస్):**
ముఖ్యమంత్రి చంద్రబాబు అసమర్థత కారణంగానే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ఇచ్చే ఈ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం ఉదయాన్నే మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఎల్లుట్ల గ్రామానికి వెళ్లి రైతు నాగలింగం కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతు నాగలింగం



ఆత్మహత్య రాష్ట్రంలోని అన్నదాతల దయనీయ పరిస్థితిని ప్రతిబింబిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతాంగం అష్టకష్టాలు పడుతోందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక నష్టాలపాలై.. అప్పులబారి నుంచి బయటకు వచ్చే మార్గం లేక దయనీయ స్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎన్నో సార్లు విజ్ఞప్తి చేశామని, అయినా రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదన్నారు. అరటి రైతు నాగలింగం ఆత్మహత్యను కూడా ప్రభుత్వం వక్రీకరిస్తుండడం బాధాకరమన్నారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ప్రకటించే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రైతు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించలేరా? అని ప్రశ్నించారు.'మీ నిర్లక్ష్యం, మీ అసమర్థత, దద్దమ్మ ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు'అని ధ్వజమెత్తారు. రైతు నాగలింగం మృతదేహానికి చట్టానికి విరుద్ధంగా పోస్టుమార్టం నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని తెలిపారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ తరఫున పోరాటం చేస్తుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. చావు పరిష్కార మార్గం కాదని, కుటుంబాలను అనాథలు చేసి వెళ్లిపోవద్దని కోరారు. కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ లేదా జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని తెలిపారు.

**రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలి**
ప్రభుత్వం రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైజలనాథ్ కోరారు. రూ.25 లక్షల పరిహారం అందించాలన్నారు. అరటి పంటకు ధరల్లేక రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని కూడా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. తమ మాట వినకపోతే ఆర్థిక సాయం కూడా అందదు అంటూ కొందరు బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి పాలనలో ఇన్సూరెన్స్ లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, అరటి పంటను కొనేవాళ్లు లేరు అని అన్నారు. ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అవుతోందని దుయ్యబట్టారు. అర్ధరాత్రి పోస్టుమార్టం చేసి పంపడం ఏంటని ప్రశ్నించారు. రైతులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తక్షణం ప్రభుత్వం అరటి పంటను కొనుగోలు చేయాలన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



**అనంతపురం వ్యవసాయం, డిసెంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్):**
ఆత్మకూరు మండలంలోని పడమటి యాలేరు గ్రామం నందు ఎకాలజీ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న మహిళా రైతు శ్రీలత రెడ్డి రైతులకు ప్రకృతి వ్యవసాయంలోని మెలుకువలు వాటి ద్వారా జీరో పెట్టుబడి విధానం తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందే మార్గాలను అలాగే నేల సారవంతం చేసే విధానాలను రైతులకు వివరించారు. ఆమె ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను చూపిస్తూ వాటి ద్వారా కలిగే లాభాలను తెలిపారు. ఎకాలజీ సంస్థ వారు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వీరభద్రరెడ్డి, రుద్రయ్య, మాట్లాడుతూ ఏకాలేజీ సంస్థ తరఫున రైతులకు సంస్థ అందిస్తున్న ప్రోత్సాహాలు విత్తనాలు పంపిణీ ప్రకృతి వ్యవసాయం పై తోడ్పాటు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎకాలజీ సంస్థ ప్రాజెక్ట్ ఎస్టీఆర్ ఓబుల్ పతి, గ్రామ సమన్వయకర్తలు సబిహా, రాజు గ్రామీణ రైతులు పాల్గొన్నారు

# కంప్యూటర్ టీచర్ కు ప్రతి నెల వేతనం నేనే అందిస్తా

## కంప్యూటర్ ల్యాబ్ ను లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం ఎడ్యుకేషన్, డిసెంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్):**
విద్యార్థుల్లో విద్య పట్ల మరింత ఉత్సాహం పెంపొందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి పాఠశాలలో కూడా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిస్తు తల్లిదండ్రులకు కూడా పిల్లలపై మరింత బాధ్యతను పెంచేలా చేశారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, సీనియర్ నాయకులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుందుర్పి మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి బైక్ ర్యాలీతో జూనియర్ కాలేజ్ వరకు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నందు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ జనవరి నెలలో ఇదే కాలేజ్ కి వచ్చినప్పుడు ఒక విద్యార్థి మాకు



కంప్యూటర్ ల్యాబ్ కావాలని అడిగారాని నేడు 10 కంప్యూటర్ లు, వాటికి సంబంధించిన టేబుల్స్, గదికి అవసరమైన ఫ్యాన్లను, విద్యుత్ బల్బులను ఎస్సార్సీ సంస్థ ద్వారా అందించి నేడు ల్యాబ్ ను ప్రారంభించామన్నారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తే వారి భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని, అందుకు అవసరమైన ట్రైనర్ ను నియమించుకుంటే వారికీ ప్రతి నెల వేతనం తానే అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాలకు, కళాశాలలకు వచ్చేందుకు బస్సులు రావడం లేదని వాటిని కూడా వచ్చే రెండు నెలల్లో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బస్సులు నడిపేలా చూస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటుకు దీటుగా బట్టలు, పుస్తకాలు, షూలు అందిస్తూ విద్యను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల కోసం వంద రోజుల యాక్షన్ ప్లాన్ రేపటి నుంచి అమలు చేస్తారని, దీని ద్వారా ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఎక్కడా కూడా ఉత్తీర్ణత తగ్గకుండా చూడటమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.మొన్న జరిగిన మాక్ అసెంబ్లీలో మన కళ్యాణదుర్గం అమ్మాయి ప్రతిపక్ష పార్టీ నాయకుడి హెూదాలో మాట్లాడిన తీరు అద్భుతంగా ఉందని ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి ఎందుకు రావాలో రాష్ట్రం మొత్తం చర్చించుకునేలా వ్యవహారించిందన్నారు.అక్కడే కుందుర్పి గ్రామానికి చెందిన ఐశ్వర్య అనే విద్యార్థి తన తల్లిదండ్రులు పడుతున్న బాధలను తెలపడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తహసీల్దార్ గారిని పిలిచి వెంటనే వారి పరిస్థితి తెలుసుకుని రేపటి సాయంత్రం లోగా ఇంటి పట్టా అందించాలని లేదంటే కలెక్టర్ తో మాట్లాడి సస్పెండ్ చేయిస్తానని అన్నారు.. తహసీల్దార్ స్పందించి రేపటిలోగా పొజిషన్ సర్టిఫికెట్ అందిస్తామన్నారు. అలాగే ఇంటికోసం సచివాలయంలో నమోదు చేయించాలని దగ్గరుండి వాళ్లకు ఇల్లు ఎలా కట్టించాలో మేము చూసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేస్తూ భోజనం ఎలా ఉంది, రోజు ఇలానే ఉంటుందా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ !

**డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్లు కూడా ప్రభుత్వ



డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరిగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది.చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్దులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫియాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ధి చేయాలి. కొతులు, కుక్కలను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగించాలి. చెత్త వేయకుండా నిరోధించాలి. ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. అప్పుడే రాష్ట్రలు స్వయంశక్తితో ముందుకు సాగుతాయి. ఇందుకోసం ప్రజలే నడుం బిగించాలి.

# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

### ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం

### ఎపి మంత్రి పార్థసారథి చొరవతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం







**హైదరాబాద్,డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)**
ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి. ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్కు వెళ్లాల్సినవి ఉన్నాయి.
ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇకపోతే దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు పరంపర కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా మూడో రోజూ పెద్ద సంఖ్యలో సర్వీసులు నిలిచిపోయాయి. శుక్రవారం మొత్తం 500కుపైగా విమానాలను సంస్థ రద్దు చేసింది. దీంతో ఎయిర్పోర్టుల్లో ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బోర్డింగ్ పక్రియ ముగిసి 12 గంటలవుతున్నా తాము వెళ్లాల్సిన విమానానికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆందోళలనకు దిగుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాముల నిరసనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన విమానం 12 గంటల పాటు ఆలస్యం కావడంతో అయ్యప్పలు ఆందోళనకు దిగారు. ఇండిగో విమానం గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సి ఉంది. ఈ విమానంలో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు సాయంత్రమే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే, విమానం శుక్రవారం ఉదయానికి కూడా బయలుదేరకపోవడంతో వారు ఆందోళనకు దిగారు. బోర్డింగ్ గేటుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలుగా తాము విమానాశ్రయంలోనే ఉన్నామని, విమానం గురించి తమకు సమాచారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, ఇండిగో విమానాల రద్దు కారణంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు, మూడు రోజులుగా విమానా సర్వీసులు లేకపోవడంతో ఎయిర్పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.

# శ్రీలంకను కుదిపేసిన దిత్వా తుఫాన్

**ఇప్పటి వరకూ 486 మంది మృత్యువాత**

**సుమారు 341 మంది ఆచూకీ గల్లంతు**



కొలంబో,**డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)** దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం , భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

# బాలకృష్ణ అభిమానులకు నిరాశ

### అఖండ-2 వాయిదా వేసిన నిర్మాణ సంస్థ



హైదరాబాద్,**డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)** బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్లో రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు వార్తలొచ్చాయి. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్ను చిత్ర బృందం రద్దు చేయడంతో.. ఆ వార్తలకు బలం చేకూరింది. తాజాగా చిత్ర విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 5న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కావాల్సిఉంది. ఈ మేరకు 14 రీల్స్ ప్లస్ సంస్థ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. 'అనివార్య కారణాల వల్ల 'అఖండ 2' షెడ్యూల్ ప్రకారం విడుదల కావడం లేదు. ఈ విషయం పట్ల చింతిస్తున్నాం. ఈ క్షణం మాకు చాలా బాధాకరమైనది. ప్రతి అభిమాని, సినీ ప్రేమికుడికి ఇది కలిగించే నిరాశను మేము అర్థం చేసుకుంటాము. ఈ విషయాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాము. ఈ నిర్ణయం పట్ల కలిగిన అసౌకర్యానికి మా హృదయపూర్వక క్షమాపణలు. ఈ సమయంలో మీ మద్దతు మాకు చాలా అవసరం. అతి త్వరలో సానుకూల నిర్ణయంతో మీ ముందుకు వస్తాం అని నిర్మాణ సంస్థ పేర్కొంది.

# చౌడేపల్లి ఎస్టియు నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం





**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 05 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండల ఎస్ టి యు ఎన్నిక స్థానిక ఎంఆర్సి ప్రాంగణం ప్రాథమిక పాఠశాల లో జరిగింది.మండల ఎస్ టి యు నూతన అధ్యక్షులుగా ఎం వసంతమ్మ, ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్, ఆర్థిక కార్యదర్శిగా షబ్బీర్ మహమ్మద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే మండల గౌరవ అధ్యక్షులుగా ఏవి సుబ్రహ్మణ్యం, అసోసియేట్ అధ్యక్షులుగా సుధాకర్ నాయుడు, సూర్య ప్రకాశ్ రెడ్డి ,అదనపు ప్రధాన కార్యదర్శిగా తులసీ నాగరాజ, రేఖ ,మహిళా అధ్యక్షులు గా సుమిత్ర, మహిళా కన్వీనర్ గా నాగరత్నమ్మ, సిపిఎస్ కన్వీనర్లుగా అర్జున్ నాయక్, వీర కుమార్, మైనార్టీ కన్వీనర్లుగా హపీజుల్లా బాషా , షేక్ భాను , ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా మోహన్ రావ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారువీరితోపాటు ఉపాధ్యక్షులుగా వెంకటస్వామి, మోహన్ యాదవ్ , ఆంజనేయమ్మ, కృష్ణవేణి, కార్యదర్శులుగా ముని రాజ యాదవ్ రమణప్ప, విజయ కుమారి, రమేష్, స్వరూపారాణి, తేజస్విని, జిల్లా కౌన్సిలర్లుగా లింగమూర్తి, ఆంజనేయులు, రవీంద్ర, టి రామకృష్ణ, కే. బాలాజీ, మురళీమోహన్, సి. నాగరాజ, డి. నారాయణ, ఆర్. సురేష్ కుమార్, కె . గంగాద్రి, ఆర్థిక కమిటీ సభ్యులుగా పి. రాధాకృష్ణ, శంకర్ నాయక్,నాగ మునికృష్ణ లు, శాశ్వత గౌరవ అధ్యక్షులుగా పి . రమణయ్య, బిన్. ప్రకాశ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరూ, మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరణకు, సంఘ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేయడం జరిగినది.
ఈ ఎన్నికకు ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మోహన్ యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు నరేంద్ర, ఎన్నికల అధికారి, పరిశీలకులుగా మంజునాథ్, శ్రీధర్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేశవరెడ్డి గారు, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ గారు, సుబ్రహ్మణ్యం రెడ్డి మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,**డిసెంబర్,5,(రిపబ్లిక్ న్యూస్)** మగువలకు బంగారం ధరలు మళ్లీ షాకిచ్చాయి. నిన్న స్వల్పంగా తగ్గిన ధరలు.. శుక్రవారంమళ్లీ పెరిగిపోయాయి. రోజుకోలాగా బంగారం ధరలు హెచ్చు తగ్గులు అవుతున్నాయి. శుక్రవారం తులం గోల్డ్పై రూ.270 పెరగగా.. సిల్వర్ ధర మాత్రం దిగొచ్చింది. ఏకంగా రూ.4,000 తగ్గింది.బులియన్ మార్కెట్లో ఈరోజు 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.270 పెరిగి రూ.1,29, 930 దగ్గర ట్రేడ్ అవుతుండగా.. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.250 పెరిగి రూ.1,19,100 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.210 పెరిగి రూ.97, 450 దగ్గర ట్రేడ్ అవుతోంది.వెండి ధర మాత్రం ఈరోజు భారీ ఉపశమనం కలిగింది. ఈరోజు బులియన్ మార్కెట్లో కిలో వెండిపై రూ.4,000 తగ్గి రూ.1,87, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. చెన్నై, హైదరాబాద్లో మాత్రం రూ.1,96,000 దగ్గర అమ్ముడవుతోంది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్కతాలో మాత్రం కిలో వెండి రూ.1,87,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.